సమావేశము - VII
వాల్యూము - II
సెం. 6

వెల : రూ. 22-00
25 మార్చి, 2017
శనివారము,
(శక సం. 1939,
చైత్రం -4)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

### విషయ సూచిక

పేజి నెం.

| | | | |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 1 |
| 2. | నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాత పూర్వక సమాధానములు (అనుబంధం-1) | ... | 18 |
| 3. | స్వల్ప వ్యవధి ప్రశ్నలు | ... | 30 |
| 4. | ప్రకటన - 1 | ... | 35 |
| | జాబితాలో చేర్చబడని నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకుసమాధానాలు సభలో ఉంచడం గురించి | | |
| | ప్రకటన -2 | ... | 36 |
| | నక్షత్రపు గుర్తు గల, నక్షత్రపు గుర్తు లేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలకు జవాబులు రాని వాటి గురించి | | |
| 5. | సభా కార్యక్రమము | ... | 36 |
| | వాయిదా తీర్మానాల అనుమతి గురించి | | |
| 6. | సంతాప తీర్మానము | ... | 36 |
| 7. | చట్టబద్ధమైన తీర్మానం | ... | 36 |
| | చికిత్సాలయ సంస్థల (రిజిస్ట్రేషను మరియు క్రమబద్ధీకరణ) చట్టం, 2010 (2010 సం.పు కేంద్ర చట్టం సెం.23) ను తెలంగాణ రాష్ట్రానికి వర్తింపచేయాలని ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నది | | |
| 8. | 2017-2018 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు (ప్రతిపాదించబడినవి) | ... | 36 |
| 9. | కోత తీర్మానముల ప్రతిపాదన (అనుబంధం-2) | ... | 37 |
| 10. | 2017-2018 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ | ... | 38 |
| 11. | 2017-2018 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు (ఆమోదించబడినవి) (అనుబంధం-3) | ... | 43 |
| 12. | 2016-17 సం.నికి వ్యయపు అనుబంధ అంచనాల సమర్పణ (ఆమోదించబడినది) | ... | 45 |



*****

# తెలంగాణ శాసన సభ కార్యాకలాపాలు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ  ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్<br>శ్రీ పి. బాబు మోహన్<br>శ్రీమతి కొండ సురేఖ<br>డా. (శ్రీమతి) జె. గీత |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా.వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

*****

# తెలంగాణ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## (ఏడవ సమావేశము – పన్నెండవ రోజు)

## శనివారం, మార్చి 25, 2017

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు**

MR. SPEAKER: Question No. 2596.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసన సభ్యులు క్వశ్చన్ నెం. 2616ని టేకప్ చెయ్యాలని పట్టుబట్టారు)

మెంబర్ విత్‌డ్రా చేసుకుంటున్నానని లెటర్ ఇవ్వడం జరిగింది. అతని విజ్ఞప్తిని కన్సిడర్ చేశాము.

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల):– సోమవారం తీసుకోండి సార్.

MR. SPEAKER: We will look into it.

**ప్రైయివేటు వాహనాల వేగ నియంత్రణ**

ప్రశ్న నెం. 92(2596)

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్) – గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ప్రైవేటు బస్సుల డ్రైవర్లు అతివేగంగా డ్రైవింగ్ చేయడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న విషయం వాస్తవమేనా,

ఆ) అయితే, అట్టి ప్రమాదాలను నివారించడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి;

ఇ) ప్రతి బస్సుకు స్పీడ్ గవర్నర్లను అమర్చాలనే నియమాన్ని ఆర్‌టీసీలో అమలుపరుస్తూ ప్రైవేట్ బస్సులలో అమలుపరచడం లేదన్న విషయం వాస్తవమేనా;

ఈ) స్పీడ్ గవర్నర్లు లేనందువల్ల ప్రైవేట్ బస్సులు గమ్యస్థానానికి వేగంగా చేరుతున్నందున ఆర్‌టీసీ బస్సులలో కన్నా ప్రైవేట్ బస్సులలో ప్రయాణించడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారన్న విషయం వాస్తవమేనా?

ఉ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

రవాణా శాఖ మంత్రి (శ్రీ పి. మహేందర్ రెడ్డి):– అ) అవునండీ.

ఆ) భద్రతా ఉల్లంఘనలకు పాల్పడిన ప్రైవేటు బస్సులపై శాఖ తరచుగా తనిఖీలను నిర్వహిస్తున్నది. పోలీసులతో పాటుగా మితిమీరిన వేగం కేసులను కనుగొని నమోదు చేయడానికి స్పీడ్ లేజర్ గన్నులను వినియోగించడమవుతున్నది. ప్రైవేట్ బస్సులను తనిఖీ చేసి వాహనాలలో రెండవ డ్రైవరును ఏర్పాటు చేయనందుకు కేసులను నమోదు చేయడమవుతున్నది. అమలు సిబ్బంది ద్వారా బస్సు కండిషన్‌ను క్రమబద్ధంగా తనిఖీ చేయడమవుతున్నది. ప్రైవేట్ బస్సులలో లగేజి తరలింపు విషయంలో కేసులను నమోదు చేయడమవుతున్నది. ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, ఆర్ అండ్ బి, జాతీయ రహదార్లశాఖల సమన్వయంతో దిద్దుబాటు చర్యలు తీసుకోవడమవుతున్నది.

ఇ) స్పీడ్ గవర్నర్లను అమర్చాలనే నియమం ఆర్‌టీసీ, ప్రైవేటు బస్సులకు వర్తింపు అవుతుంది.

ఈ) లేదండీ.

ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జలగం వెంకట్రావు (కొత్తగూడెం): అధ్యక్షా, ముఖ్యంగా ఓఆర్ఆర్‌పైన యాక్సిడెంట్స్ ఎక్కువగా జరిగి చాలా మంది చనిపోతున్న పరిస్థితులను మనం చూస్తున్నాను. వాహనాల స్పీడ్ కంట్రోల్‌కి మనం చేపడుతున్న చర్యలేమిటి? ఆర్‌టీసీకి సంబంధించి మాత్రమే ఈ ప్రశ్నలో జవాబు చెప్పడం జరిగింది. ఆర్‌టీసీ కాకుండా ప్రైవేట్ వాహనాల పరిస్థితి ఏమిటి? డ్రైవర్లు వాహనాలను ఏ స్పీడ్‌తో నడుపుతున్నారో, స్పీడోమీటర్ ద్వారా వారికి తెలుస్తూ ఉంటుంది.

స్పీడ్‌గా వెళ్లే డ్రైవర్‌కి ఇన్‌ఫర్మేషన్ ఉండేలా ఓఆర్ఆర్ మీద సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. తద్వారా అతను స్పీడ్‌ని కంట్రోల్ చేయగలడు. స్పీడ్ కంట్రోల్‌కి సంబంధించి 3-4 డిఫరెంట్ స్టెప్స్‌ని మిగతా దేశాలలో ఫాలో అవుతున్నారు. మితిమీరిన వేగంతో వాహనాలను నడిపితే, పోలీసులు వాహనాలను ఆపి చలాన్ వేస్తారు. అదే విధంగా రెండు, మూడు సార్లు ఆ వ్యక్తి దొరికినట్లయితే, అతనికి మితిమీరిన వేగం వల్ల జరిగే యాక్సిడెంట్స్‌పై క్లాసులు ఇస్తారు. సర్టెయిన్ నంబర్ ఆఫ్ అవర్స్ అతనికి ట్రైనింగ్ ఇప్పించే కార్యక్రమం కూడా ఉంటుంది. డ్రంక్ అండ్ డ్రైవ్ తో యాక్సిడెంట్స్ అయితే, ఏ విధమైన ఇబ్బందులుంటాయో వాటి గురించి తెలియజేస్తారు. ఆ విధంగా మన దగ్గర చేసే ఆలోచన ఏమైనా ఉందా? సినిమాహాల్స్‌లో, టీవీల ద్వారా పబ్లిక్ ఇన్‌ఫర్మేషన్ మెసేజెస్‌లో స్పీడ్ కంట్రోల్ గురించి, స్పీడ్ వల్ల జరిగే యాక్సిడెంట్స్ గురించి, తదుపరి కుటుంబ సభ్యులు ఏ విధంగా ఇబ్బంది పడతారో, యాక్సిడెంట్స్‌లో ఒక వ్యక్తి చనిపోయినా లేదా గాయాలపాలైనా ఆ వ్యక్తి కుటుంబం ఏ విధంగా ఇబ్బంది పడుతుందో, ఏ విధంగా కుటుంబ వ్యవస్థ ఇబ్బంది పడుతుందో తెలియజేసే విధంగా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

**శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి (నల్గొండ):-** హైదరాబాద్ విజయవాడ రహదారిపై కేసినేని ట్రావెల్స్ అదే విధంగా ఇతర ట్రావెల్స్‌కి సంబంధించి ప్రతిరోజూ మినిమమ్ రెండు వేల బస్సులు తిరుగుతున్నాయి. అవి గంటకు 140-160 కిమీ వేగంతో ప్రయాణిస్తున్నాయి. మన వెహికిల్ గంటకు 120 కి.మి వేగంతో వెళ్తుంటే, మనల్ని ఓవర్‌టేక్ చేసి మరీ ఆయా వాహనాలు వెళ్తుంటాయి. మొన్న జే.సి ట్రావెల్స్‌కి సంబంధించి బస్ యాక్సిడెంట్ నార్కెట్‌పల్లి హైవే మీదే జరిగింది. బస్సులు అతివేగంగా నడపకుండా ఉండే విధంగా రహదారుల పై కెమేరాలు ఏర్పాటు చేసి, స్పీడ్ లిమిట్‌ను పెట్టాలి. మినిమమ్ వంద కి.మీ స్పీడ్ దాటి వాహనాలను నడపకూడదని స్పీడ్ లిమిట్ పెట్టి, కెమేరాలు ఎక్కడ పెడుతున్నారో తెలియకుండా ఏర్పాటు చేస్తే, యాక్సిడెంట్స్‌ని నివారించవచ్చు. ప్రైవేట్ బస్సులు ప్రతి ఆర్.టీ.సి డిపో దగ్గర అంటే చౌటుప్పల్, నార్కెట్‌పల్లి, సూర్యాపేట, కోదాడ డిపోల ఎదురుగా ఆగుతున్నాయి. దీనికి సంబంధించి డిపార్ట్‌మెంట్ పరంగా ఏ విధమైన చర్యలు చేసుకుంటున్నారో చెప్పాలని కోరుతున్నాను.

**శ్రీ దుర్గం చిన్నయ్య (బెల్లంపల్లి):-** ధన్యవాదాలు అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలకు సంబంధించి, ముఖ్యమంత్రి గారు వేగవంతంగా పనులు చేయిస్తున్నారు. కొత్తగా 31 జిల్లాలు ఏర్పడ్డాయి కనుక ఆర్‌టీసి బస్సులు ప్రతి గ్రామానికి ఏర్పాటు చేసే విధంగా చర్య తీసుకోవాలి. గత ప్రభుత్వ హయాంలో ఆర్.టీ.సి. బస్సులు గ్రామాలకు వేయలేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఏ గ్రామంలో కూడా ఒక్క ఎర్ర బస్సును చూసిన పాపాన పోలేదు. నా నియోజకవర్గంలో ఇప్పటికీ ఒక్క ఎర్ర బస్సు వచ్చిన సందర్భం లేదు. మండలాలకు కూడా ఆర్.టీ.సి బస్సులు లేవు. మా ఛైర్మన్ గారికి రెండు, మూడు సార్లు ఈ విషయమై రిక్వెస్ట్ చేశాను. గ్రామాల నుండి బెల్లంపల్లి జూనియర్ కాలేజీకి రావాలంటే బస్సులు ఉండడం లేదు. ఆటోలు ఇతర వాహనాలలో రావడానికి ఇబ్బంది అవుతుంది కాబట్టి కొన్ని కొత్త బస్సులను ఏమైనా గ్రామాల నుండి బెల్లంపల్లికి ఏమైనా ఏర్పాటుచేస్తున్నారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. మా బెల్లంపల్లిలో కొత్త డిపో ఇవ్వమని రెండు, మూడు సార్లు మంత్రి గారిని అడిగాను. రాష్ట్రంలో కొత్త డిపోలను ఏమైనా ఏర్పాటు చేస్తున్నారా, చేస్తే, బెల్లంపల్లికి ప్రయారిటీ ఇచ్చి డిపో ఇవ్వాలని అడుగుతున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి:-** అధ్యక్షా, రహదారులపై అతి వేగంగా వెళ్లే బస్సులపై చర్యలు తీసుకుంటున్నాము. ఇప్పటికే 25 కేసులను నమోదు చేశాము. కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు ఒక ప్రశ్న అడిగారు. రహదారులపై లేజర్ స్పీడ్స్ పెంచి, యాక్సిడెంట్స్ కాకుండా, ఎక్కువ స్పీడ్స్ వెళ్లే వెహికిల్స్‌పై కేసులు పెట్టి యాక్సిడెంట్స్ కాకుండా చూస్తున్నాము.

**10.10 ఉ.** జాతీయ రహదారుల మీద ఎక్కువ స్పీడ్ వెళ్లే వాహనాల మీద చర్యలు తీసుకుంటాము. ప్రజల విజ్ఞప్తుల మేరకు రహదారులపై యాక్సిడెంట్లు కాకుండా ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే విషయంలో లఘు చిత్రాన్ని రూపొందించి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సినిమా థియేటర్లలో ప్రచారం చేస్తున్నాము. సభ్యులు దుర్గం చిన్నయ్య గారు మాట్లాడుతూ గ్రామాలలో ఇంకా చాలా ఆర్‌టిసి బస్సుల సంఖ్య పెంచాలని అడిగారు. నిజానికి పల్లెవెలుగు బస్సులు నష్టం వచ్చినప్పటికీ అన్ని గ్రామాలలో నడుపుతున్నాం. ఇంకా రాష్ట్రంలో1200 నుంచి 1500 గ్రామాలకు ఆర్‌టిసి బస్సు సౌకర్యం లేదు. కొత్తగా 1100 బస్సులు కొనుగోలు చేయగా అందులో 230 బస్సులు మినీ బస్సులు వస్తున్నాయి. కాబట్టి గ్రామాలలో ఎక్కడైతే ఆర్‌టిసి బస్సు అవసరమున్నదో అక్కడ నడిపిస్తాము. అంతే కాకుండా ఈ మధ్య కాలంలో అన్ని గ్రామాలలో పంచాయతీ రోడ్లు వేస్తున్నందున ఎక్కడెక్కడైతే బస్సు సౌకర్యం లేని గ్రామాలున్నాయో అటువంటి గ్రామాలలో తప్పకుండా ఆర్‌టిసి బస్సులు నడిపిస్తాము.

**శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:–** అధ్యక్షా, స్పీడ్ కంట్రోల్ గురించి 100 కిలోమీటర్లకుంటే ఎక్కువ స్పీడ్‌పోయే వాహనాల డ్రైవర్లపై ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు. రెండవది హైదరాబాదు నుంచి బెంగళూరు వెళ్లడానికి అయిదున్నర గంటల నుంచి ఆరు గంటల సమయంలో రీచ్ అవుతున్నారు. అంటే యావరేజ్‌గా దాదాపు 150 కి. మీ. స్పీడ్‌తో నడుపుతున్నారు. అందువల్ల యాక్సిడెంట్ల సంఖ్య బాగా పెరిగింది. కాబట్టి రోడ్లమీద సి.సి కెమెరాలను ఏర్పాటుచేసి ఎక్కువ స్పీడ్ వెళ్లే వాహనాలను గుర్తించి వారిపై కేసులు బుక్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి:–** అధ్యక్షా, చెక్‌పోస్టుల మీద కూడా సి.సి కెమెరాలు పెట్టి ఎక్కువ స్పీడ్ వెళ్లే వాహనాలన్నింటిని గుర్తించి చర్యలు తీసుకుంటున్నాము. సభ్యులు వెంకట్‌రెడ్డి గారు చెప్పినట్లుగా హైవేల మీద ఎక్కువ యాక్సిడెంట్లు అవుతున్నందున, హైవేల మీద ఎక్కువ స్పీడ్ పోకుండా ఉండేందుకు కావలసిన చర్యలు తీసుకుంటున్నాము.

MR.SPEAKER:-Question No. 2387 Minister for Panchayat Raj

**గ్రామపంచాయతీ భవనాలు**

ప్రశ్న నెం. 93( 2387)

సర్వశ్రీ రసమయి బాలకిషన్ (మానుకొండూర్), బానోత్ శంకర్ నాయక్ (మహబూబాబాద్), చిలుముల మదన్‌రెడ్డి (నర్సాపూర్)– గౌరవనీయులైన పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రం ఏర్పడిన తర్వాత మంజూరైన గ్రామపంచాయతీ భవనాల మొత్తం సంఖ్య ఎంత?

ఆ) సదరు ఉద్దేశానికై ఇప్పటివరకు అంచనావేసిన వ్యయం, చేసిన మొత్తం వ్యయం ఎంత?

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):–**

అ) 2315 గ్రామ పంచాయతీ భవనాలను మంజూరు చేయడమయింది.

ఆ) రూ.301.00 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది. అందులో, ఇప్పటివరకు రూ.33.47 కోట్లను ఖర్చు చేయడమయింది.

**శ్రీ బానోత్ శంకర్ నాయక్:–** అధ్యక్షా, రాష్ట్రం ఏర్పడిన తరువాత మొత్తం ఎన్ని గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు చేశారు? ఆ భవనాల అంచనా వ్యయం ఎంత? వాటికోసం ఇప్పటి వరకు చేసిన ఖర్చు ఎంత? అలాగే గత పాలకులు ఎస్.సి, ఎస్.టిలను ఓట్ బ్యాంకుగానే వాడుకున్నారు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత తండాలన్నింటిని గ్రామ పంచాయతీలుగా చేయాలని నిర్ణయించడం పట్ల మా ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వచ్చే ఎన్నికల నాటికి పంచాయతీలకు పక్కా భవనాలు నిర్మించి వాటినుంచే కార్యకలాపాలు జరిపే విధంగా ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించి తండాలను గ్రామపంచాయతీలుగా మార్చాలని కోరుతున్నాను. అలాగే పంచాయతీ ఎన్నికలు జరిగి మూడు సంవత్సరాలు అయింది. అయినప్పటికీ మేము గ్రామాల వెంట వెడుతుంటే చాలా గ్రామపంచాయతీ భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. కాబట్టి నూతన భవనాలు వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నాను. అలాగే గ్రామ సచివాలయ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం పక్కా భవనాలను నిర్మించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**శ్రీమతి గొంగిడి సునీత (ఆలేరు)**:– అధ్యక్షా, ఎక్కడైతే గ్రామపంచాయతీ భవనాలు లేవో అక్కడ భవనాలను మంజూరు చేస్తున్నారు. కాబట్టి అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి నూతన భవనాలు ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎక్కడైతే మేజర్ గ్రామ పంచాయతీలున్నాయో అక్కడ పాలకసంఘం 18 మంది సభ్యులు, 20 మంది సభ్యులు ఉన్నప్పుడు ఈ ప్రభుత్వమిస్తున్న గ్రామ పంచాయతీ భవనం మోడల్ పాలకవర్గం సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి సరిపోవడం లేదు. అదే విధంగా గ్రామపంచాయతీ పరిధిలోకి దాదాపు 21 విభాగాలు వస్తాయి కాబట్టి ఆ సంబంధిత అధికారులను పిలిపించుకొని రివ్యూ మీటింగ్ పెట్టుకుందామన్నా ఆ భవనాలు సరిపోవడం లేదు కాబట్టి దయచేసి మేజర్ గ్రామపంచాయతీలకు రూ.13 లక్షలు కాకుండా రూ.25 లక్షల అంచనా వ్యయంతో మంజూరిస్తే తప్పకుండా సమావేశ మందిరం పెద్దగా నిర్మించుకోవడానికి అవకాశముంటుంది. గ్రామ స్థాయిలో నిర్వహించే రివ్యూ మీటింగులు ఏ కాలంలోనైనా నిర్వహించుకోవడానికి బాగుంటుంది. కాబట్టిమేజర్ గ్రామపంచాయతీల భవన నిర్మాణాలకు రూ.25 లక్షలు మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ చిలుముల మదన్‌రెడ్డి:–** అధ్యక్షా, టీ.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తరువాత ఎక్కువ సంఖ్యలో గ్రామపంచాయతీ భవనాలను మంజూరు చేయడం జరిగింది. గ్రామపంచాయతీ భవనాలకు

రూ. 13 లక్షలు ఇస్తున్నారు కానీ అవి సరిపోవడం లేదు. కాబట్టి కనీసం ఒక భవనానికి రూ. 16 లక్షలకు పెంచినట్లైతే మండలం హెడ్‌క్వార్టర్‌లో ఉండే గ్రామపంచాయతీలకు గానీ నియోజకవర్గ హెడ్‌క్వార్టర్‌లో ఉన్న గ్రామపంచాయతీలకు గానీ నిధులు ఎక్కువ కేటాయించాలని కోరుతున్నాను. నర్సాపూర్ నియోజకవర్గంలో మంజూరైన వాటిలో 95 శాతం నిర్మాణం చేయడం జరిగింది. ఈ సంవత్సరం కొత్త జిల్లాలు ఏర్పాటైన తరువాత మెదక్ జిల్లాను సిద్ధిపేట, సంగారెడ్డి మరియు మెదక్ జిల్లాగా విభజించిన అనంతరం ఇప్పుడు మెదక్ నుంచి ప్రతిపాదనలు పంచాయతీరాజ్ శాఖకు పంపకుండా ఇతర డిపార్టుమెంటుకు పంపి మా ప్రపోజల్స్ అయిపోయాయి అంటున్నారు. కాబట్టి దయచేసి పంచాయతీరాజ్ శాఖామంత్రిగారు అన్ని జిల్లాలకు వచ్చిన మాదిరిగా మెదక్ జిల్లాకు కూడా 92, 93 పంచాయతీ భవనాలు మంజూరయ్యాయి కాబట్టి వాటి నిర్మాణాలు వెంటనే చేపట్టాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి (ఎల్లారెడ్డి):–** అధ్యక్షా, గ్రామపంచాయతీ భవనాలను పంచాయతీరాజ్ శాఖ నుంచి మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గ్రామాలలో ఇప్పుడు కడుతున్న భవనాలు అసంపూర్తిగా ఉన్నాయి. ప్రభుత్వమిస్తున్న రూ. 13 లక్షలకు పంచాయతీరాజ్ భవనాలు పూర్తి కావడం లేదు. కాబట్టి దయచేసి అదనంగా మరో రూ. 3 లక్షలు పెంచినట్లైతే పనులు మొత్తం పూర్తవుతాయి. పాత పంచాయతీ భవనాలు కొన్ని శిథిలావస్థలో ఉన్నాయి. వాటిని రిపేరు చేస్తే బాగుపడే అవకాశమున్నది. కాబట్టి రిపేర్ల గురించి రూ. 5 లక్షలు కేటాయిస్తే బాగుంటుంది. మండలం హెడ్‌క్వార్టర్‌లో సుమారు 10 లక్షల పాపులేషన్ ఉంటుంది కాబట్టి పాలకమండలి సభ్యులు 18 మంది ఉంటారు. కాబట్టి అటువంటి చోట పెద్ద సమావేశ మందిరాన్ని నిర్మించాల్సి ఉన్నందున రూ. 25 లక్షలు కేటాయించాలని కోరుతున్నాను. అంతేకాకుండా గ్రామపంచాయతీలలో మరుగుదొడ్లు నిర్మించినట్లైతే వచ్చిపోయే పబ్లిక్‌కు కూడా బాగుంటుంది. ఆ రకంగా చర్యలు చేపట్టాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. నా నియోజకవర్గంలో చాలా గ్రామపంచాయతీలకు భవనాలు లేవు కాబట్టి అటువంటి వాటికి కూడా వెంటనే మంజూరివ్వాలని కోరుతున్నాను.

**శ్రీ రసమయి బాలకిషన్‌:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా గ్రామపంచాయతీల వ్యవస్థను మరింత పటిష్టం చేసి గ్రామ పంచాయతీల ద్వారా గ్రామ అభివృద్ధికి శ్రీకారం చుడుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి అలాగే పంచాయతీరాజ్ శాఖామాత్యులకు హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ ఒక విషయం మాత్రం మీద్వారా మంత్రిగారికి గుర్తుచేయ దల్చుకున్నాను. గ్రామపంచాయతీలకు భవనాలు మంజూరు చేయడం చాలా హర్షించదగిన విషయం అయినా వాటికి కేటాయించిన నిధులు మాత్రం ఇప్పుడు మనం అనుకుంటున్న గ్రామపంచాయతీల నిర్మాణానికి సరిపోయే పరిస్థితి లేదు. చాలా చోట్ల మా ఎమ్మెల్యే నిధుల నుంచి కూడా రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలు వెచ్చించి పూర్తి చేయించుకుంటున్నాము. ముఖ్యంగా గ్రామ సచివాలయమే గ్రామానికి దేవాలయం లాంటిది కాబట్టి గ్రామం అభివృద్ధి చెందాలంటే ఒక చిరునామాగా నిలబడే గ్రామ పంచాయతీ భవనానికి సుమారు రూ. 20 లక్షలు కేటాయించగల్గినప్పుడు మనం అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది. మరీ ముఖ్యంగా అందులోనే మహిళలకు సంబంధించి ప్రత్యేకంగా ఒక గదిని కేటాయించాలని చెప్పాము. గ్రామ పంచాయతీలో పనిచేసే సిబ్బందికి ఏ మాత్రం సరిపోయే పరిస్థితి లేనప్పుడు లేదంటే గ్రామానికి సంబంధించి ఏదైనా సమావేశం ఏర్పాటు చేసుకోవాలన్నా చాలా ఇబ్బందిగా ఉన్నందున మంత్రిగారు మరొక్కసారి పునరాలోచించుకొని పెద్ద గ్రామ పంచాయతీలకు కేటాయించే నిధుల గురించి చిన్న గ్రామపంచాయతీలైతే రూ.20 లక్షలు, మేజర్ గ్రామపంచాయతీలైతే రూ.25 లక్షలు మంజూరు చేయాల్సిందిగా మీద్వారా కోరుతున్నాను.

10.20 ఉ. **శ్రీ జూపల్లి కృష్ణా రావు:–** అధ్యక్షా, మన రాష్ట్రంలోని 8684 గ్రామ పంచాయతీలకు గాను 2-06-2014 వరకు 5857 గ్రామ పంచాయతీలకు భవనాలు ఉన్నాయి.2-06-2014 సంవత్సరం నుంచి నేటి వరకు 2315 పంచాయతీ భవనాలకు రూ.13 లక్షల చొప్పున రూ. 395 కోట్లు మంజూరు చేసి పనులు పూర్తి చేయగా, ఇంకా మరో 579 ఇంకా ప్రొగ్రెస్‌లో ఉన్నాయి. 1583 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, సమావేశ మందిరం, సర్పంచ్ గది, పంచాయతీ సెక్రటరి రూమ్, కంప్యూటర్ మరియు స్టోర్ రూమ్ ఉన్నాయి. పెద్ద గ్రామ పంచాయతీలకు ఈ భవనం సరిపోదని సభ్యులు కోరిన విషయమై రాష్ట్రంలో ఎన్ని మేజర్ గ్రామ పంచాయతీలు ఉన్నాయని, ఎప్పటివరకు, ఎంతమేరకు చేయగల్గుతామనే సాధ్యాసాధ్యాలను పరిశీలించి, వీలైనంత మేరకు సానుకూలంగా పరిశీలించే ప్రయత్నం చేస్తాము.

తాండాలను గ్రామ పంచాయతీలుగా చేయాలని గౌరవ సభ్యులు శంకర్ నాయక్ గారు కోరిన విషయంలో ప్రస్తుత పంచాయతీల టర్మ్

ముగిసిన తరువాతనే తండాలను గ్రామపంచాయతీలుగా చేయడం జరుగుతుంది. గ్రామ పంచాయతి భవనాల్లో టాయిలెట్ల నిర్మాణాలకు శాంక్షన్ ఉన్నది వాటిని నిర్మాణం చేసే ప్రయత్నం చేస్తాము, కొంత డబ్బులు కేటాయించి చిన్న చిన్న రిపేర్‌లు చేస్తే భవనాలు అందుబాటులోకి వచ్చే విధంగా ఉన్నట్లైతే వాటిని పరిశీలన చేసి మరమ్మత్తులు చేసే ప్రయత్నం చేస్తాము. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో పాత పంచాయతీ భవనాలను పునరుద్దరించడం, కొత్తవి మంజూరు చేసి వచ్చే రెండు సంవత్సరాల్లో అన్ని గ్రామాలకు భవనాలను ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను. పదమూడు లక్షల రూపాయలు సరిపోవని మరో రెండు లక్షల రూపాయలను పెంచాలని గౌరవ సభ్యులు రవిందర్ రెడ్డి గారు కోరిన విషయాన్ని తప్పకుండా పరిశీలిస్తాము. మేజర్ గ్రామ పంచాయతీలు ఉన్న చోట పాజిటివ్‌గా ఆలోచన చేసి పరిశీలిస్తామని చెప్పడం జరిగింది, వీటితోబాటు మండల మరియు జిల్లా పరిషత్ భవనాలను కూడా శాంక్షన్ చేశాము.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, కొత్తగూడెం

ప్రశ్న నెం. **94 (2429)**

Sri Venkata Rao Jalagam - Will the Deputy Chief Minister (Education) be pleased to state:

a) Whether it is a fact that buildings at the Government Polytechnic College, Kothagudem are in dilapidated condition;

b) If so, the action being initiated for sanction and construction of new buildings;

c) Whether there is any proposal to shift the Government Polytechnic College to University College of Engineering, Kothagudem Campus;

d) If so, the time by which it will be taken up?

DEPUTY CHIEF MINISTER (EDUCATION) (SRI KADIAM SRIHARI):-

a) Yes, sir. Most of the buildings are in a dilapidated condition as these were constructed way back from 1957 to 1995.

b) In 2014-15, a new hostel for girls was completed under Centrally Sponsored Scheme with an estimated cost of Rs.1-00 crore. In 2015-16 with State Plan funds of Rs.45 lakhs, three class rooms (with light roof) have been taken up. Rs.3-00 crores has been sanctioned under State Plan in 2016-17 for construction of a new hostel block for the SC/ ST boys.

(c & d) The proposal is under consideration of the Government.

**శ్రీ జలగం వెంకట్ రావు:–** అధ్యక్షా, డిప్యూటి సిఎమ్ గారు తెలియజేసిన సమాధానంలో సింగరేణికి టెక్నికల్ రిసోర్సెస్ అవసరమనే ఉద్దేశంతో కొత్తగూడెంలో 1957వ సంవత్సరంలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలను స్థాపించడం జరిగింది. ఈ కళాశాలలో చదువుకున్న వారు ఫోర్‌మెన్స్‌గా, ఇంజనీర్లుగా, సబ్ ఇంజనీర్లుగా, జిఎమ్, ఎజిఎమ్స్‌గా, డైరక్టర్స్ సింగరేణిలో మరియు భారతదేశంలోని ఎన్.ఎమ్.డి.సి. మొదలైన పెద్ద పెద్ద సంస్థల్లో పని చేస్తున్నారు. ఆ పాలిటెక్నిక్ కళాశాలలోని 8 బ్రాంచుల్లో 1600 మంది విద్యార్థులు చదువుతున్నారు. గర్ల్స్ హాస్టల్‌కు కంపౌండ్‌వాల్, ఫెసిలిటీస్ లేవనే కారణంచేత ఆ భవనం ఆక్యుపేషన్‌లో రాలేదు. మిగతా భవనాలు కూడా చాలా దీనావస్థలో ఉన్నాయి. సైన్స్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటిని ఏర్పాటు చేసే ప్రెమిసెస్‌లోకి హోం శాఖ మంత్రి గారు చెప్పిన విధంగా ఐ.టి.ఐని కూడా అక్కడకి తరలించి కొత్త నిర్మాణాలను చేపడితే, అది ఎడ్యుకేషన్ హబ్‌గా, యూనిఫామ్‌గా అభివృద్ధి చెందడంతోబాటుగా కామన్ ఫెసిలిటీస్‌ని వినియోగించుకునే అవకాశం ఉంటుంది. ఈ విధంగా చేయడం వల్ల ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుంది. ఈ విషయమై గౌరవ మంత్రి వర్యులు కే.టీ.ఆర్. గారితో మాట్లాడిన సందర్భంలో మైనింగ్ ఫోకస్ ఉన్న ఆస్ట్రేలియన్ యూనివర్సిటి వారు ఇక్కడ పాట్నర్‌షిప్ పెడుతామని, కోల్ ఇండియా, సింగరేణి మరియు ఇతర ప్రభుత్వ రంగ సంస్థల సహాయం కోరి దీనిని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసే అవకాశం ఉంటుంది. రుద్రంపురంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను కె.ఎస్.ఎమ్. ప్రెమిసెస్‌లోకి, సైన్స్ అండ్ టెక్నాలజీలోకి మార్చడానికి ఒప్పుకోవాలని విద్యా శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం):–** అధ్యక్షా, ఖమ్మంలో నేను చదువుకున్న కెఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యంత దీనావస్థలో భవనాలు కూలిపోయే దశలో ఉన్నాయని ముఖ్యమంత్రి గారిని కోరగా రూ. 2.80 కోట్లను మంజూరు చేసినందుకు వారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. గౌరవ మంత్రి గారు మొన్న ఇచ్చిన ఉత్తర్వులో ఎడిషనల్ క్లాసెస్ అని ఇచ్చిన ఉత్తర్వులను న్యూ బిల్డింగ్‌గా మార్చాలని విద్యాశాఖ మంత్రి గారిని కోరుకుంటున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, 1957వ సంవత్సరంలో కొత్త గూడెంలో, కొత్తగూడెం మైనింగ్ ఇనిస్టిట్యూట్ పేరిట ఈ ఇనిస్టిట్యూట్‌ని ఏర్పాటు చేసి 1983వ సంవత్సరంలో దీనిని పాలిటెక్నిక్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. ప్రస్తుతం ఆరు రెగ్యులర్

డిప్లమా కోర్సులు మరియు సెకండ్ షిఫ్ట్‌లో మరో రెండు కోర్సులు ద్వారా దాదాపుగా 1600 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. 1957వ సంవత్సరంలో నిర్మించిన భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి, వాటిని పూర్తిగా రిప్లేస్ చేసి కొత్తగా నిర్మించడానికి 14 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని అంచనా వేయడం జరిగింది. స్థానిక శాసనసభ్యులు జలగం వెంకట్ రావు గారు, ఈ ఇనిస్టిట్యూట్‌ని ఇంజనీరింగ్ కళాశాల ప్రెమిసెస్‌లో నిర్మించినట్లైతే దానిని ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేయవచ్చని, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలు వస్తున్నందున మరియు ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉన్నందున మంజూరు ఇచ్చిన ఈ మూడు కోట్ల రూపాయలతో ఇంజనీరింగ్ కళాశాల ప్రెమిసెస్‌లో ఈ ఇనిస్టిట్యూట్‌ని నిర్మించినట్లైతే బాగుంటుందని, ల్యాండ్‌ని డిమార్క్ చేసి ఇనిస్టిట్యూట్ వైస్‌గా భూమిని ఇస్తామని చెప్పినందున ఆ విషయాన్ని పరిశీలించి తప్పకుండా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులు అజయ్ కుమార్ గారు కోరినట్లుగా రూ.2.25 కోట్లకు అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్స్ ఇచ్చి త్వరలోనే ఏఎస్ఆర్ జూనియర్ కళాశాల పనులు చేపడుతామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

10.30 ఉ. **శ్రీ బి. మదన్ లాల్ (వైరా):–** అధ్యక్షా, వైరా నియోజక వర్గంలో నాలుగు గిరిజన మండలాలు ఉన్నాయి. ఆ నియోజక వర్గంలో ఇప్పటి వరకూ డిగ్రీ కాలేజి లేదు. కాబట్టి, వైరా నియోజక వర్గంలోని డిగ్రీ కాలేజి విషయమై గౌరవ మంత్రి గారు ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు లేని నియోజకవర్గాలను గుర్తించి మ్యాపింగ్ చేయడం జరిగింది. అదే విధంగా జూనియర్ కళాశాలలు లేని మండలాలను కూడా మ్యాపింగ్ చేయడం జరిగింది. ప్రభుత్వ పరంగా తప్పకుండా ఒక విధాన పరమైన నిర్ణయం తీసుకుని కొత్తగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ప్రారంభించే సందర్భంగా డిగ్రీ కళాశాలలు లేని నియోజక వర్గాలకు ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## వార్డెన్ పోస్టుల భర్తీ

ప్రశ్న నెం. 95 (2346)

**సర్వశ్రీ ర్యాగ కృష్ణయ్య (ఎల్.బి. నగర్):–** అడవులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలో ఖాళీగా వున్న వార్డెన్ పదవుల సంఖ్య ఎంత?

ఆ) సదరు పదవులను భర్తీ చేయడం కోసం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

ఇ) ఆ పదవులను ఎప్పటిలోగా భర్తీ చేయడమవుతుంది?

**అడవులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గారు (శ్రీ జోగు రామన్న):–**

అ) ప్రస్తుతం మెట్రిక్–పూర్వ హాస్టళ్లలో 166 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్–II ఖాళీలు, మెట్రిక్ అనంతరం హాస్టళ్లలో 64 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్–II ఖాళీలు, మొత్తం మీద 230 పదవులు ఖాళీగా వున్నాయి.

ఆ – ఇ) ఈ పోస్టులన్నీ భర్తీ చేయడానికి ప్రభుత్వం తరపున అన్ని సన్నాహాలు కొనసాగుతున్నాయి. ఇది టి.ఎస్. పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు పంపడం జరుగుతోంది. అది పూర్తి కావాలంటే ఆలస్యం జరుగుతుంది. కాబట్టి, అంత కన్నా ముందు ఔట్ సోర్సింగ్ విధానంలో ఈ సంవత్సరం భర్తీ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది.

**శ్రీ ఆర్. కృష్ణయ్య:–** అధ్యక్షా, బీసీ హాస్టళ్లలో వార్డెన్ పోస్టులు దాదాపు రెండు మూడు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నాయి. ఒక్కొక్క వార్డెన్ రెండు నుండి నాలుగు హాస్టళ్లను మెయింటేన్ చేస్తున్నారు. వార్డెన్లను కాంట్రాక్ట్ లేదా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పోస్టుల భర్తీ చేయాలని చెప్పినప్పటికీ, పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా భర్తీ చేస్తున్నామని ఒకసారి, కాంట్రాక్ట్ ద్వారా భర్తీ చేస్తున్నామని ఒకసారి చెప్పి జాప్యం చేయడం మూలంగా హాస్టళ్ల విద్యార్థుల మీద దీని ప్రభావం పడుతుంది. దీని వల్ల హాస్టల్ విద్యార్థుల యొక్క రిజల్ట్ కూడా పడిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. ఈ విషయమై అధికారులు గాని, ప్రభుత్వం గాని, ఏ మాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదు. ఇది ఎమర్జెన్సీ సర్వీసు. ఒక వార్డెన్ ఒక హాస్టల్ మెయింటేన్ చేయడమే కష్టము. ఒక వార్డెన్ మూడు, నాలుగు హాస్టళ్లను ఏ విధంగా మెయింటేన్ చేస్తారు? ఈ విషయమై వెంటనే ప్రభుత్వం వార్ ఫుటింగ్ మీద చర్య తీసుకోవాలి. కాలేజి హాస్టళ్లకు కేటాయించిన గ్రేడ్–II వార్డెన్లు ఎం.టెక్, ఎం.బీ.ఏ., ఎం.ఎస్.సీ., ఎం.బి.బి.ఎస్., బి.టెక్ చదివిన విద్యార్థులు ఉన్నారు. ఇటువంటి క్వాలిఫికేషన్లు ఉన్న వాళ్లను గ్రేడ్–II పోస్టుల్లో రిక్రూట్ చేసిన తరువాత కూడా చాలా మంది వార్డెన్లు ఇప్పటికే రాజీనామా చేసి వెళ్లిపోతున్నారు. డి.ఎస్.సి. పోస్టులకు నోటిఫికేషన్ రాగానే వార్డెన్

పోస్టులు ఖాళీ అయిపోతున్నాయి. వార్డెన్ పోస్టులు ఎలాంటివంటే కత్తి మీద సాము లాంటిది. ఏ చిన్న పొరపాటు జరిగినా ఈ పోస్టుకు భద్రత లేదని, ప్రమోషన్లు కూడా లేవని వెళ్లిపోతున్నారు. కాలేజి హాస్టళ్లకు గ్రేడ్–I పోస్టులను అప్‌గ్రేడ్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఈ విషయమై ప్రభుత్వం చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కాలేజి హాస్టళ్లకు ఎక్కువ క్వాలిఫికేషన్‌ను ఫిక్స్ చేయాలి. కాలేజి హాస్టళ్లకు డిగ్రీ విత్ బిఇడి ఉన్నది దానిని అప్‌గ్రేడ్ చేసి పీజీ విత్ బిఇడి పెట్టినట్లైతే బాగుంటుంది. వీళ్ల క్రింద ఉన్నవాళ్లు ఎమ్.బి.ఏ., ఎమ్.టెక్. చదివే వాళ్లు ఉంటారు. వార్డెన్ మాత్రం డిగ్రీ చేసిన వాళ్లు ఉండడం వలన వాళ్ల స్టాండర్డ్ సరిపోవడం లేదు కాబట్టి, ఆ పోస్టులను ప్రభుత్వం రైవైజ్ చేయాల్సిన అవసరం ఉంది. చాలా హాస్టళ్లల్లో వర్కర్లే వార్డెన్లుగా పని చేస్తున్నారు. కాబట్టి, వర్కర్లనూ, వార్డెన్లనూ రిక్రూట్ చేసి ఈ విషయమై తగు చర్య తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీమతి బోడిగ శోభ(చొప్పదండి):–** అధ్యక్షా, చొప్పదండి నియోజక వర్గంలో బాలికల బీసీ హాస్టళ్లు ఉన్నాయి. ఆ హాస్టళ్లలో వార్డెన్లు లేక రాత్రి పూట పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. మన ప్రభుత్వం వార్డెన్లను నియమించే అవకాశం ఏమైనా ఉందా? అదే విధంగా గంగాధరం లోకల్‌లో బీసీ బాలికల హాస్టల్‌లో వార్డెన్ ఉంటుంది. కానీ, తన డ్యూటీ చేయదు. రాత్రి పూట చెకింగ్ కోసం పోలీసులను ఆ హాస్టల్‌కు పంపిచాను. నేను కూడా స్వయంగా వెళ్లి రాత్రి పూట విజిట్ చేసినప్పుడు కూడా వార్డెన్ రాలేదు. జీతం మాత్రం తీసుకుంటుంది. మెనూ ప్రకారం సరుకులు ఇవ్వకుండా రూమ్‌లో పెట్టుకుని లాక్ చేసుకుని వెళ్లిపోతుంది. నేనే స్వయంగా హాస్టల్ విజిట్ చేసి పిల్లలకు సోప్స్, ప్లేట్స్, బ్రష్‌లు, బెడ్‌షీట్లు ఇవ్వడం జరిగింది. సరైన వార్డెన్ లేకపోవడం వలన ఆ హాస్టల్‌లో రాత్రి పూట అమ్మాయిలు ఉండలేకపోతున్నారు. ఈ విషయమై మా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా యాక్షన్ లేదు. దయ చేసి వార్డెన్లు లేని చోట వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలని, వార్డెన్లు ఉండీ సక్రమంగా పని చేయని వారి మీద కూడా కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):–** అధ్యక్షా, ఆడ పిల్లలు గాని, మగ పిల్లలు గానీ ఉన్న బీసీ హాస్టళ్లలో చాలా వార్డెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విద్యార్థుల పర్యవేక్షణ ఆయా హాస్టళ్లలో ఉన్న వార్డెన్లే చూడాలి. ఎక్కడ ఇబ్బంది జరిగినా హాస్టళ్లలో ఉన్న విద్యార్థులు ఇబ్బంది పడతారు. నా నియోజక వర్గంలో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను తక్షణం భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. ఆరు నుండి పదవ తరగతి చదువుతున్న హాస్టళ్లు మరియు కాలేజీ హాస్టళ్లకు సరైన వార్డెన్లు ఉండాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత విద్యా సంవత్సరం ముగుస్తుంది. కాబట్టి, వచ్చే విద్యా సంవత్సరానికైనా మంత్రి గారు చెప్పిన 230 పోస్టులను భర్తీ చేయడం ద్వారా హాస్టల్ విద్యార్థులు సక్రమంగా చదువుకోడానికి అవకాశం ఉంటుందని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ):–** అధ్యక్షా, బీసీ హాస్టళ్లలోని వార్డెన్ల కొరత విషయమై మంత్రి గారు ఆలోచించాలి. మా నియోజక వర్గంలో బీసీ హాస్టళ్లకు సంబంధించిన భవనాలు లేక చాలా హాస్టళ్లు కోళ్ల ఫారాల్లో నడుస్తున్నందున పిల్లలకు చాలా ఇబ్బంది కలుగుతోంది. ఉన్న అర కొర భవనాల్లో మెయింటెనెన్స్ లేదు. కరెంట్ వైర్లు ఊడిపోవడం, గోడల పెచ్చులు ఊడిపోవడం, బాత్‌రూమ్‌లకు డోర్‌లు లేకపోవడం వంటి ఇబ్బందులు ఉన్నాయి. మెయింటేన్ చేయడానికి డబ్బులు లేక భవనాలన్నీ శిథిలావస్థకు చేరుతున్నాయి. కాబట్టి, భవనాలను మెయింటేన్ చేయడానికి తగినన్ని నిధులను కేటాయిస్తూ, భవనాలు లేని హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించే విధంగా గౌరవ మంత్రి గారు చొరవ చూపాలని కోరుతున్నాను.

**శ్రీ జోగు రామన్న:–** అధ్యక్షా, అందరు సభ్యులూ ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని కోరడం జరిగింది. ప్రీ మెట్రిక్ గాని, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో 230 గ్రేడ్–II పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పడం జరిగింది. వాటన్నింటినీ ఈ సంవత్సరం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు పంపినప్పటికీ, కొంత ఆలస్యం జరిగే అవకాశం ఉన్నందున ఆ పోస్టులను ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేస్తామని గౌరవ సభ్యులకు మరొకసారి తెలియజేస్తున్నాను. కాలేజీ హాస్టళ్ల విషయంలో గ్రేడ్–I పోస్టుల స్థానంలో గ్రేడ్–II పోస్టులు ఇవ్వడం జరుగుతుందని ఆర్. కృష్ణయ్య గారు చెప్పడం జరిగింది. తప్పకుండా వాటిని అప్‌గ్రేడ్ చేస్తూ, సర్వీసు రూల్స్ కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రాబోయే రోజుల్లో గ్రేడ్–II పోస్టులు లేకుండా గ్రేడ్–I పోస్టుల్లో క్వాలిఫికేషన్ ఉన్న వాళ్లనే తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**10.40 ఉ.** సభ్యులు గంగాధర్ గారు, శోభ గారు బి.సి హాస్టళ్ల వార్డెన్ల గురించి చెప్పడం జరిగింది. తప్పకుండా వారిపై ఎంక్వైరీ చేయించి, వార్డెన్లపై, అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. రాజయ్య గారు, రవీంద్రకుమార్ గారు, అదేవిధంగా మిగిలిన సభ్యులు అడిగిన అన్ని విషయాలపై, అంటే,

చాలా సంవత్సరాల నుంచి ఇప్పటి వరకు పక్కా భవనాలు లేకుండా ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే. కనుక ఎక్కడెక్కడ హాస్టళ్లకు పక్కా భవనాలు లేవో, ఆ రిపోర్టులను తెప్పించుకోవడం జరిగింది. అదేవిధంగా చాలా సంవత్సరాల నుంచి మెయిన్‌టెనెన్స్ సరిగా లేని మైనర్ రిపేర్స్ కోసం రూ.ఒక కోటి, 34లక్షలు కూడా రిలీజ్ చేయడం జరిగింది.

వచ్చే అకడమిక్ సంవత్సరానికి ముందే, ప్రతి హాస్టల్‌కి చిన్న చిన్న మైనర్ రిపేర్లు, ఫ్లోరింగ్, బాత్‌రూమ్‌లు, అన్నిటినీ చేయాలని, గతంలోనే అధికారుల సమావేశంలో తెలియజేయడం జరిగింది. కొన్ని హాస్టళ్లు ఇన్‌ఛార్జ్‌లతో నడుస్తున్నందున కొన్ని ఇబ్బందులు వున్న మాట వాస్తవమే. తప్పకుండా వాటన్నిటినీ భర్తీ చేయుటకు చర్యలు తీసుకుంటామని ఈ సంవత్సరం ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అన్ని పోస్టుల్ని కూడా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేసుకుని తరువాత, టి.ఎస్.పి.ఎస్.సి ద్వారా భర్తీ చేస్తామని తెలియజేస్తున్నాను.

**ఆర్.టి.ఏ కార్యాలయాన్నింటిలో ఆన్‌లైన్‌లో సర్వసులను**

ప్రశ్న నెం.96 (2421)

సర్వశ్రీ గువ్వల బాలరాజు (అచ్చంపేట), అజయ్‌కుమార్ పువ్వాడ, మలిపెద్ది సుధీర్‌రెడ్డి (మేడ్చల్) – గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రవాణా శాఖ రాష్ట్రంలోని ఆర్‌టిఏ కార్యాలయాన్నింటిలో ఆన్‌లైన్‌లో సర్వసులను ప్రారంభించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) ఈ ఆన్‌లైన్ సర్వీసుల ద్వారా ప్రజలకు లభ్యమవుతున్న అదనపు సౌకర్యాలు ఏమిటి?

రవాణా శాఖ మంత్రి (పి. మహేందర్ రెడ్డి):

అ) అవునండీ.

ఆ) వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

1. లెర్నర్స్ లైసెన్స్, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం 2008 నుండి నిర్దిష్ట తేదీ, సమయంతో ఆన్‌లైన్ సర్వీసులను అమలు చేయడమయింది.

2. శాఖకు చెందిన మరో 57 సర్వీసులను 2.8.2016 తేదీ నుండి నిర్దిష్ట విధానంతో ఆన్‌లైన్‌లో లభ్యపరచి, అమలు చేయడమయింది.

3. 2.8.2016 నుండి 3.3.2017 తేదీ వరకు చేసిన ఆన్‌లైన్ వ్యవహారాల పరిమాణం క్రింది విధంగా ఉన్నాయి.

| | | | |
|---|---|---|---|
| * | లెర్నర్ లైసెన్స్ | : | 5.41 లక్షలు |
| * | డ్రైవింగ్ లైసెన్స్ | : | 6.13 లక్షలు |
| * | రిజిస్ట్రేషన్ | : | 10.59 లక్షలు |
| * | ఫిట్‌నెస్ ధృవపత్రం | : | 2.43 లక్షలు |
| * | పర్మిట్లు | : | 1.70 లక్షలు |

ఇ) ఈ ఆన్‌లైన్ సర్వీసుల ద్వారా ప్రజలకు లభ్యమయిన అదనపు సౌకర్యాల వివరాలు క్రింది విధంగా వున్నాయి.

1.పౌరులు సమయాన్ని ఆదా చేసుకోవడం కోసం తమకు అనుకూలమైన తేదీ, సమయాన్ని సూచించి, ఆన్‌లైన్ సర్వీసులను పొందేందుకు http://www.transport.telangana.gov.in. అనే పదాన్ని రవాణా శాఖ పోర్టల్‌ను సంప్రదించాలి.

2. వివరాలకు ఆన్‌లైన్/మీ.సేవ/ఈ.సేవ/డెబిట్ కార్డు/క్రెడిట్ కార్డు ద్వారా రుసుం చెల్లింపు కోసం సదుపాయాన్ని కల్పించడమయింది.

3. స్లాట్‌ను బుక్ చేసుకున్న వెనువెంటనే వ్యవహార వివరాలను సూచిస్తూ సమాచారం నిమిత్తం పౌరునికి ఎస్ఎంఎస్ పంపడమవుతుంది.

4. పౌరులు ఆయా ఆర్‌టిఏ కార్యాలయాలకు ఎస్ఎంఎస్‌తో వెళ్లి, సంబంధిత డాక్యుమెంటరీ రుజువును చూపించి అవసరమైన సేవలను పూర్తి చేసుకోవచ్చు.

5. ఆన్‌లైన్ విధానం నగదు రహిత వ్యవహారాలకు హామీ ఇచ్చి, కార్యాలయాల వద్ద వేచివుండే కాలాన్ని నివారించుకోవచ్చును.

అదేవిధంగా గతంలో ట్రాన్స్‌పోర్ట్ కార్యాయానికి వెళ్లాలంటే భయం వున్న పరిస్థితులు ఉన్నాయి. కనుక ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎవరికీ ఇబ్బందులు రాకుండా, ప్రజలకు మెరుగైన ఆన్‌లైన్ సేవలు అందించడం జరుగుతుంది.

**శ్రీ గువ్వల బాలరాజు:– అధ్యక్షా,** ఈ ఆన్‌లైన్ విధానం చదువుకున్న వారికి ఉపయోగకరంగా ఉంటుంది. కానీ, చదువురాని నిరక్షరాస్యులకు, ఈ ఆన్‌లైన్ సేవలు అందే విధంగా కౌంటర్‌వద్ద కానీ, డిపోస్ వద్ద కానీ, ఆఫీసుల వద్ద కానీ, వారికోసం సేవలందించడం కోసం సిబ్బందిని నియమించే ఆలోచన ఉందా? అదే విధంగా ఆన్‌లైన్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన లక్ష్యాలు ఎంత వరకు నెరవేరుతున్నాయి. అదే విధంగా ప్రభుత్వానికి ఎంత మేరకు ఖర్చు ఆదా జరుగుతోంది. ఆన్‌లైన్ విధానాన్ని పూర్తి స్థాయిలో ప్రజలకు అర్థమయ్యే పద్ధతిలో, అందుబాటులోకి వచ్చే విధంగా ప్రత్యేకమైన

చర్యలు చేపట్టడం కోసం ప్రభుత్వం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:– అధ్యక్షా,** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్.టి.సి సేవలు ఆన్‌లైన్ చేయడం ద్వారా కామన్ ప్రాక్టీస్ ఆర్.టి.ఐ ఆఫీసులు అన్నిచోట్ల కూడా బ్రోకర్స్ ఉండడం వల్ల వారి ద్వారా వినియోగదారులు లైసెన్స్‌లు, ఆర్.టి.ఎ పుస్తకాలు, సర్టిఫికేట్స్ కానీ, పొల్యూషన్ క్లియరెన్స్ సర్టిఫికెట్స్‌ని తీసుకురావలసిన దుర్భర పరిస్థితి నుంచి ఈ రోజు రవాణాశాఖామాత్యులు, మరియు కె.టి.ఆర్ గారి ఆధ్వర్యంలో రూపొందించిన ఈ విధానం ద్వారా అనేకమంది ఆన్‌లైన్ సేవలు పొందుతున్నారు. ఇందులో ప్రస్థావించబడిన సేవలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించారని చెబుతున్నారు. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్ కార్యాలయాలకు ఈ సేవలన్నీ విస్తరించవలసిన అవసరం ఉంది.

దానితోపాటు ఎమ్.వ్యాలెట్ అనే యాప్‌ని హైదరాబాద్ నగరంలోనే ప్రవేశ పెట్టారు. ఈ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ప్రస్తుతం సిటీలో పది లక్షలమంది లబ్ధి పొందుతున్నారు. ఈ యాప్ ద్వారా సీ బుక్ కానీ, లైసెన్స్ కానీ, ఇన్స్యూరెన్స్ వంటి ఇతరత్రా డాక్యుమెంట్స్ అన్నీ కూడా డైరెక్ట్‌గా యాప్‌ను ఓపెన్ చేసి, ట్రాఫిక్ పోలీస్ వివరాలు అడిగినా చూపించే అవకాశం ఉంటుంది. దీన్ని మిగతా నగరాలకు విస్తరించాల్సిన అవసరం ఉంది. కనుక అటువంటి ప్రపోజల్ ఏమైనా ఉందా, ఒకవేళ ఉంటే దయచేసి ఆ వివరాలు తెలపాలని కోరుకుంటున్నాను.

అదేవిధంగా పొల్యూషన్ క్లియరెన్స్ సర్టిఫికేట్‌ను ఇందులో పొందుపరచాలని కోరుతున్నాను. చాలాచోట్ల ఆర్.టి.ఐ అప్రూవ్డ్ పొల్యూషన్ సర్టిఫికేట్ ఇచ్చే వెహికల్స్‌ని పెట్టుకుని బోగస్ పొల్యూషన్ సర్టిఫికేట్స్‌ను ఇస్తున్నారు. దానిని కూడా అరికట్టడానికి, ఈ ఆన్‌లైన్ సేవలు ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉంది. తద్వారా నగరాలన్నిటికీ, పట్టణాలన్నిటికీ కూడా ఆన్‌లైన్ సేవల్ని విస్తృత పరచే విధానం ఉంటే మంత్రి గారు తెలియజేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

**శ్రీ వి.శ్రీనివాస గౌడ్:–** ఇండియాలోనే తెలంగాణ రాష్ట్రంలో ఆన్‌లైన్ విధానం టాప్ అధ్యక్షా. మంత్రి గారు చెప్పినట్లు కర్షన్ కూడా తగ్గిపోయింది. కానీ, కొన్ని సవరణలు చేసుకుంటే, దేశ వ్యాప్తంగా ఇంకా మంచి పేరు వచ్చే అవకాశం ఉంది. ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో హెవీ వెహికల్ డ్రైవర్లు, డ్రైవింగ్ లైసెన్స్‌లను, మూడు సంవత్సరాలకు ఒకసారి రెనీవల్ చేసుకుంటారు. అదేవిధంగా రెనీవల్ అయిన కార్డ్సు పోస్ట్ ద్వారా వారి ఇళ్లకు పంపుతారు. కానీ, వీరు రెనీవల్ చేసుకున్న తరువాత వారు ఇళ్లు మారితే ఇబ్బందులు వస్తున్నాయి. కొత్త లైసెన్స్‌లను పోస్ట్ ద్వారా పంపాలని, రెనీవల్స్ కార్డ్స్ మాత్రం డ్రైవర్లకు బైపోస్ట్ ద్వారా కాకుండా బైహ్యాండ్ ద్వారా ఇస్తే బాగుంటుంది.

ఈ కంప్యూటర్ ట్రస్ట్‌లో హైలీ క్వాలిఫైడ్ క్యాండిడేట్స్ అంటే, ఎమ్.టెక్, బి.టెక్, ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో పి.హెచ్.డి చేసిన వారు కూడా వున్నారు. భవిష్యత్తులో వీరి కోసం ఫిట్‌నెస్ సెంటర్‌కు మెషనరీస్‌ను ప్రైవేట్ వారు అందించినా, డిపార్ట్‌మెంట్ ద్వారా ఉన్న అధికారులకే ఈ ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. కనుక ఈవిషయాలను ప్రైవేట్‌వారికి అప్పజెప్తే, పెద్ద దందాలా అయ్యే ప్రమాదం ఉంది. కనుక ఆ శాఖ వారినే పర్యవేక్షకులుగా పెడితే బాగుంటుంది.

ఆన్‌లైన్‌లో అప్లై చేసుకున్న తరువాత ట్రాన్జాక్షన్‌కి ఎక్కువ సమయం పడుతోంది. మేడ్చల్, రంగారెడ్డి వంటి కొన్ని ప్రాంతాల్లో 1500 నుంచి 2000 వరకు ట్రాన్జాక్షన్స్ జరుగుతున్నాయి. కనుక ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. కనుక 500 ట్రాన్జాక్షన్‌లకు ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

కొన్ని కార్యాలయాల్లో ట్రాక్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. కానీ, కొన్ని భవనాలకు స్థలం లేక ట్రాక్‌లను నిర్మించలేదు. కనుక భవనాల కోసం స్థలాన్ని ఐడెంటిఫై చేసి, దాని ప్రక్కనే సైంటిఫిక్ ట్రాక్‌ని ఏర్పాటు చేసినట్లైతే, డ్రైవింగ్ శిక్షణను తీసుకునే వారికి వీలుగా ఉంటుంది. స్పీడ్ గవర్నెన్స్‌ను కూడా పెట్టాలి. వరల్డ్ వైడ్ ఆర్గనైజేషన్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, హెవీ వెహికల్స్‌కి 80 కిలోమీటర్లు, కార్లకి 60 కిలోమీటర్లు, టూవీలర్స్‌కి 60 కిలోమీటర్లని, 2014లో ఒక ఇన్‌స్ట్రక్షన్‌ని ఇచ్చింది.

**10.50 ఉ.** స్పీడ్ గవర్నెన్స్ పెట్టనందుకు మనకు రెండు రకాలుగా నష్టం వస్తుంది. ఆర్.టి.సి బస్సులకు మనం స్పీడ్ గవర్నెన్స్ పెడుతున్నాము. ఆర్.టి.సి బస్సులో ఎక్కిన వ్యక్తి ముందరే బస్సు వేగంగా వెళ్లిపోతుంది అనుకున్న టైంకు చేరుస్తుంది. ఒకసారి ఆర్.టి.సి. బస్సులో ఎక్కిన ఆయన మరొకసారి ప్రైవేటు బస్సుల్లో ఎక్కిన తర్వాత మళ్లీ ఆర్.టి.సి. బస్సుల్లో ఎక్కరు. దాని వల్ల ఆర్.టి.సి నష్టపోతుంది. స్పీడ్ గవర్నెన్స్ పెట్టనందుకు యాక్సిడెండ్స్ అయి జనం చనిపోతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన నార్మ్స్ ప్రకారం ప్రైవేటు బస్సులకు స్పీడ్ గవర్నెన్స్ పెట్టినట్లయితే యాక్సిడెంట్‌లను అరికట్టవచ్చు, సభలో ఉన్నటువంటి సమీప బంధువులు చాలా మంది చనిపోయారు. కనుక

దయచేసి స్పీడ్ గవర్నెన్స్ ఏర్పాటు చేయాలి. కొన్ని చెక్‌పోస్టులు ఇంకా అక్కడనే పెట్టడం జరిగింది. కృష్ణా చెక్‌పోస్ట్, కొన్ని చెక్ పోస్టులను మనం మిస్ కావడం జరిగింది. అక్కడ కూడా మనం సిబ్బందిని నియమించినట్లయితే పూర్తి స్థాయిలో మనకు రెవెన్యూ వచ్చే అవకాశం ఉంటుంది.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! بہت بہت شکریہ آپ کا۔ آج کا یہ جو question ہے، وہ Online Services in RTA کے اوپر ہے۔ آر ٹی اے آن لائن ہونے کی وجہ سے بے شک پبلک کو کافی سہولت ہوئی ہے۔ مگر میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ آن لائن ہونے سے ہر چیز آن لائن نہیں ہوتی، کچھ چیزوں کے لئے آر ٹی اے آفیس جانا پڑتا ہے۔ ہمارے فلور لیڈر اکبر الدین اویسی صاحب نے نمائندگی کرکے بنڈلہ گوڑہ میں ایک آر ٹی اے آفیس قائم کروایا۔ وہ آفیس شروع ہوکر ایک سال سے زیادہ کا عرصہ گزر چکا ہے، مگر آج تک بھی وہاں پر مکمل سہولیات فراہم نہیں کی گئی ہیں۔ جیسا ابھی موسم گرما آرہا ہے، وہاں پر لوگ دھوپ میں ٹھہر رہے ہیں۔ پورے پرانے شہر کا آر ٹی اے آفیس بنڈلہ گوڑہ میں ہے اور کافی نئے registrations ہو رہے ہیں۔ لوگ رجسٹریشن کے لئے وہاں آرہے ہیں مگر لوگوں کو دھوپ میں کھڑے ہونا پڑ رہا ہے۔ ہماری پارٹی کی جانب سے وہاں پینے کے پانی کا mineral water plant ڈالا گیا ہے۔ مگر میں حکومت سے یہ کہنا چاہتا ہوں کہ آپ نے نیا آر ٹی اے آفیس تو بنا دیا، مگر جو لوگ وہاں پر رجسٹریشن کے لئے آتے ہیں، licence renewal کے لئے آتے ہیں یا نیا licence بنانے کے لئے آتے ہیں، وہ تو سامنے سے آرہے ہیں، لیکن اگر ان کو پوری سہولیات فراہم نہ کی جائیں تو بڑا مسئلہ ہو جائے گا۔ اس کے ساتھ ساتھ میں آپ کے ذریعہ یہ کہنا چاہتا ہوں کہ ٹولی چوکی کے اندر ایک آر ٹی اے آفیس موجود ہے جو بالکل چھوٹی سی جگہ پر کرایہ کی عمارت میں ہے۔ وہاں پر گراؤنڈ تک موجود نہیں ہے۔ جو لوگ fitness اور trial کے لئے آتے ہیں، وہاں ان کی وہ ضرورت پوری نہیں ہوسکتی۔ تو میں آپ کے ذریعہ منسٹر صاحب سے خواہش کرتا ہوں کہ آئی ٹی آئی ملے پلی میں تقریباً 27 ایکڑ زمین ہے جس پر کافی قبضے بھی ہو رہے ہیں، اگر آپ ٹولی چوکی کا آر ٹی اے آفیس وہاں پر منتقل کریں گے تو لوگوں کو بہت سہولت ہوگی صاحب۔ بہت بہت شکریہ آپ کا۔

**శ్రీ పి.మహేందర్ రెడ్డి:–** అధ్యక్షా, మీ సేవా, ఈ సేవా కేంద్రాలను అన్ని మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంచాము. ఈ ఆన్‌లైన్ సేవల ద్వారా హైదరాబాద్ పట్టణంలో అలాగే ముఖ్య పట్టణాల్లో, రూరల్ ప్రాంతాల్లో మా అధికారులందరూ అందుబాటులో ఉండి పని చేస్తున్నారు. ఆర్.టి.ఎ కార్యాలయంలో సహాయక కేంద్రాలు కూడా పని చేస్తున్నాయి. ఏజెంట్ వ్యవస్థను రవాణా శాఖ ప్రోత్సహించడం లేదు. బ్రోకర్లందరిని కూడా ప్రక్కకు పెట్టి అధికారులందరు ఆన్‌లైన్ ద్వారా ప్రజలకు సేవలందిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్ వ్యాలెట్‌ను ప్రవేశపెట్టగా, ఇప్పటికే ఇరవై మూడు లక్షల మంది దానిని డౌన్‌లోడ్ చేసుకున్నారు. అజయ్‌గారు అడుగుతూ ఇతర పట్టణాలల్లో కూడా ఈ ప్రోగ్రామ్‌ను చేస్తారా అని అడిగారు. ఇది మంచి ప్రోగ్రామ్. ఎందుకంటే వెహికల్ ఆపగానే అందులో అన్ని వివరాలు వస్తున్నాయి కాబట్టి తప్పకుండా వారు చెప్పినట్లు ప్రయత్నం చేస్తున్నాము. పొల్యూషన్ సర్టిఫికేట్ కూడా ఆన్‌లైన్ ద్వారా జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటాము. అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ భవనాలను ఏర్పాటు చేస్తాము. వెహికల్ ఫిట్‌నెస్ సెంటర్‌లను డిపార్ట్‌మెంట్ చూస్తుంది. బండ్లగూడ ఆర్‌టిఏ ఆఫీసును ఏర్పాటు చేయడానికి రూ. 33 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. బండ్లగూడ ఆర్‌టిఏ ఆఫీసులో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తాము. ఆన్‌లైన్ సేవలు అందించు కుంటూ గ్రామీణ ప్రాంతంలో కూడా మా అధికారులను ఎక్కువ మందిని ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా వారికి అన్ని సదుపాయాలు కల్పిస్తాము.

## సిర్పూర్ పేపర్ మిల్లు పునరుద్ధరణ

ప్రశ్న నెం.97(2317)

డాక్టర్ జెట్టి గీత (జహీరాబాద్) శ్రీ తమ్మన్న గారి రాంమోహన్ రెడ్డి (పరిగి), డా.జి.చిన్నారెడ్డి (వనపర్తి)– సమాచార సాంకేతిక విజ్ఞాన, పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) మంచిర్యాల జిల్లాలోని ప్రతిష్టాత్మకసిర్పూర్ పేపర్ మిల్లులను మూసివేసిన విషయం వాస్తవమేనా?

ఆ) సదరు పరిశ్రమను మూసివేసినందున, అనేకమంది కార్మికులు, సిబ్బంది తమ జీవనోపాధిని కోల్పోయిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, సదరు పరిశ్రమను పునరుద్ధరించడానికి తీసుకున్న చర్య ఏమిటి ?

సమాచార సాంకేతిక విజ్ఞాన, పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ కె.తారకరామారావు )

అ) అవునండీ. మెసర్స్ సిర్పూర్ పేపర్ మిల్లులను 28.09.2014 తేదీ నుండి మూసివేయడమయింది.

ఆ) అవునండీ.

ఇ) బి.ఐ.ఎఫ్.ఆర్ నియమావళి ప్రకారం, వేలంపాట ప్రక్రియ ద్వారా కొత్త కొనుగోలుదారునికి యూనిట్ అమ్మకాన్ని చేపట్టాలని ఐడిబిఐ ఆధ్వర్యంలోని బ్యాంకుల కన్సార్టియంను ఆదేశించడ మయింది. ప్రభుత్వం కాగితం పరిశ్రమ నుండి ప్రసిద్ధి చెందినట్టి అనేక అంతర్జాతీయ, జాతీయ వ్యాపార బృందాలతో క్రియాశీలకంగా పరస్పరం చర్చలు జరిపి, వేలంపాట ప్రక్రియలో పాల్గొనవలసిందిగా

కోరింది. సరైన కొనుగోలుదారుడిని గుర్తించిన మీదట, ప్రభుత్వం, సముచిత పునరుద్ధరణ ప్యాకేజీని అభివృద్ధి చేయడానికి వారితో కలిసి పనిచేస్తుంది.

**డా. జెట్టి గీత:–** అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పారు. వారు ఈ విషయంలో ఇటీవలే ఒక మీటింగు పెట్టుకున్నారని పేపర్ ద్వారా చూడడం జరిగింది. ఈ కంపెనీ నిజాం కాలంలో 1938లో ఏర్పాటైంది. చాలా కాలం నడిపిన తర్వాత బిర్లా వాళ్లు తీసుకోవడం జరిగింది. బిర్లా వాళ్ల తర్వాత పోద్దార్ అనే వాళ్లు తీసుకోవడం జరుగుతుంది. మంచి లాభాలు కూడా వచ్చాయి. సంవత్సరానికి 30 కోట్లు, 40 కోట్ల లాభాలతో నడిచినటువంటి సిర్పూర్ పేపర్ మిల్లులో దాదాపు మూడు వేల మంది పని చేస్తున్నటువంటి కార్మికులు ఉన్నారు. సడన్‌గా ఆ మిల్లు లాభాల్లో నుంచి నష్టాల్లోకి పోయి బిఐఎఫ్ఆర్‌కు కూడా సిక్ ఇండస్ట్రీ అని ధరఖాస్తు చేసుకొని, లాంగ్ టర్మ్ షట్‌డౌన్ అని చెప్పి పూర్తిగా సెప్టెంబర్ 2014లో షట్‌డౌన్ చేశారు.

గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఎందుకు ఏ యాక్షన్ తీసుకోలేదని మిమ్మల్ని అడుగుతున్నాను. వారి మేనిఫెస్టోలో పారిశ్రామిక అభివృద్ధి అనే చాప్టర్‌లో మూతపడిన పరిశ్రమలను పునరుద్ధరిస్తాము. ప్రత్యామ్నాయ పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. అందులో ఆజంజాహి మిల్స్, ప్రాగా టూల్స్, అల్విన్, హెచ్ఎమ్‌టి, ఐడిపిఎల్, హెచ్‌సిఎల్, ఎఫ్‌సిఐ రామగుండం ఇలాంటి పరిశ్రమలను మేము పునరుద్ధరిస్తామని వారు వారి మేనిఫెస్టోలోనే పెట్టడం జరిగింది. మూడు సంవత్సరాలుగా ఎందుకు దీన్ని వదిలివేశారని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. ఎందుకంటే మిల్ ఓనర్ గురించి కాదు కానీ, రోడ్డున పడ్డటువంటి పారిశ్రామిక కార్మికుల గురించి మనం ఆలోచించాల్సినటువంటి అవసరం ఉంటుంది. కుటుంబ సమేతంగా వాళ్లు రోడ్డు మీద పడడం ఎంతో మంది ప్రాణాలు కూడా కోల్పోవడం జరిగింది. దాదాపు 11 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని వింటున్నాము. గుండెపోటుతో చనిపోయామని వింటున్నాము. ఇవన్నీ అక్కడ జరిగాయి. అక్కడ నుంచే కార్మిక యూనియన్ ప్రెసిడెంట్‌గా గెలిచినటువంటి హోంమంత్రి గారు, అప్పుడు ఇంకా వారు హోం మంత్రి కాలేదు. అక్కడకి పోయి ఈ ప్రభుత్వం వస్తే తప్పకుండా సహకరిస్తామన్నారు. వారే యూనియన్‌కు ప్రెసిడెంట్ అయిన తర్వాత దానికి ఎలాంటి సహకారం అందలేదు. మూడు సంవత్సరాల్లో గౌరవ మంత్రిగారు కేటిఆర్‌గారు ఇంకా ఎక్కువగా బాధ్యత తీసుకొని ఉంటే ఈ ఇష్యూ వచ్చేది కాదు. ఎలక్ట్రిసిటీ డ్యూస్, ట్యాక్స్ డ్యూస్ ఇవన్నీ ఉన్నాయని ప్రమోటర్ వచ్చి మంత్రి వర్యులను వేడుకొని సహాయం చేయమని చెప్పారు. ఈ డ్యూస్ కొంత డెఫర్‌మెంట్ చేస్తే, నేను మళ్లీ దీన్ని మొదలుపెట్టగలుగుతాను. లోకల్ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌తో టైఅప్ అవసరం, పల్ప్ అవసరం వీటిని బయట నుంచి తెప్పిస్తుంటే ఖర్చులు ఎక్కువ అవుతున్నాయి. లోకల్ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ టై అప్ ఇవ్వమని అడిగారు, వర్కింగ్ క్యాపిటల్ కోసం 50కోట్ల లోన్ కూడా అడగడం జరిగింది. ఇప్పుడు మేము అన్ని రాయితీలు ఇస్తాము, కొత్త ఫ్యాక్టరీలకు ఇచ్చినట్లు ఇస్తావము. మేము ఆదుకుంటామంటున్నారే కానీ మూడు సంవత్సరాల్లో ఆ పని చేసి ఉంటే ఈ ఫ్యాక్టరీ మూతపడి పోయుండేది కాదేమో అని నేను భావిస్తున్నాను. అక్కడి వర్కర్లకు కూడా అదే భావన ఉంది.

**11.00 ఉ.** ఆక్షన్ జరిగింది. ఫిబ్రవరి 16న వేలం వేశారు. IDBI plus its Constituents of Bankers కలిసి ఆక్షన్ చేయడం జరిగింది. విచిత్రమేమిటంటే ఒక్క బిడ్డరు కూడా రాలేదు. కారణం, off-set price చాలా ఎక్కువగా కోట్ చేయడం జరిగింది. ఈ విషయంలో మంత్రి గారు ఆలోచించి, మీరు ఏ విధంగా దీనికి సహకరిస్తారు? మీరు కొంచెం పాజిటీవ్ అండ్ ప్రో యాక్టీవ్ రోల్ ప్లే చేసి ఉంటే గత మూడు సంవత్సరాలుగా బహుశా అది మూత పడి ఉండేది కాదని నేను భావిస్తున్నాను. ఇప్పటికైనా దాని విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుని ఏమి చేయబోతున్నారు? ఆ వర్కర్లను దృష్టిలో పెట్టుకుని మిల్లును మాత్రం తెరిపించాల్సిన అవసరం ఉంది.

**శ్రీ టి. రామ్మోహన్ రెడ్డి:–** సిర్‌పూర్ పేపర్ మిల్ పునరుద్ధరణ గురించి మంత్రివర్యులు కె.టి.ఆర్. గారు పద్దుల మీద మాట్లాడుతూ కూడా చెప్పడం జరిగింది. ఇది కోణప్ప గారి నియోజకవర్గంలో ఉంది. కోణప్ప గారు ఎన్నో సార్లు కాలికి బలపం కట్టుకున్నట్టుగా మా దగ్గరకు, ఆర్గనైజేషన్ దగ్గరకు వెళ్లడానికి ప్రయత్నం చేశారు. దీని మీద సీరియస్‌గా పని చేస్తామని చెప్పి కూడా మంత్రి గారు చెప్పడం జరిగింది. హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్ వారు మనకు స్వాతంత్ర్యం రావడానికి ముందే 1938వ సంవత్సరంలో ఈ పరిశ్రమను ప్రారంభించడం జరిగింది. 1942లో ప్రొడక్షన్ మొదలైంది. 1953లో బిర్లా బ్రదర్స్ టేకోవర్ చేయడం జరిగింది. అప్పుడు ప్రతి సంవత్సరం 5,100 టన్నుల ప్రొడక్షన్‌తో ప్రారంభమయి, 83,550 ప్రొడక్షన్‌కు పెరిగింది. 3,000 మంది కార్మికులు ఈ పరిశ్రమ మీద ఆధారపడి ఉన్నారు. ఈ పరిశ్రమ మూత పడడంతో దీని మీద ఆధారపడిన కార్మికులు కొంతమంది ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. కుటుంబాలు పూర్తిగా వీధిన పడి దిక్కుతోచని పరిస్థితుల్లో తెలంగాణ

వెనుకబడిన ప్రాంతాలలో ఈ పరిశ్రమ ఉంది. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన తెలంగాణ శాసన సభ మీద ఉంది. ముఖ్యంగా ఈ పరిశ్రమ లోపల ప్రింటింగ్ పేపర్, బ్యాంకు లెడ్జర్లు, ఇంటిమేషన్ కార్డులు, క్రాఫ్ట పేపర్లు, డూప్లికేటింగ్ పేపరు, గ్రాఫింగ్ పేపరు, క్రోమ్ పేపరు, ఇవన్నీ కూడా మన గవర్నమెంటు ఆర్గనైజేషన్‌కు చాలా అవసరమైన ప్రొడక్టులు ప్రొడక్షన్‌లో ఉన్నాయి. చేనేత వస్త్రాలను ఒక రోజైనా ధరించి మనం చేనేత కార్మికులను ఆదుకోవాలనే మాట కె.టి. రామారావు గారు చెబుతూ ఉంటారు. మన ప్రభుత్వానికి అవసరమైన ఈ ప్రొడక్ట్సును అన్నింటినీ కూడా ఐ.డి.బి.ఐ. బ్యాంకు ద్వారా పర్చేజ్‌చేసి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర బ్యాంకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్, సిండికేట్ బ్యాంకు మొదలైన బ్యాంకులకు రూ.422 కోట్ల రుణ భారం ఏదైతే ఉందో, దాన్ని ప్రభుత్వమే ఇంటరెస్ట్ ఫ్రీ లోన్ క్రింద పేమెంట్ చేసి, ఆ పేపర్ మిల్లును పునరుద్ధరిచడానికి యాక్షన్ తీసుకోవలసిందిగా నేను మంత్రి గారిని కోరుతున్నాను.

**డా. జి. చిన్నా రెడ్డి:–** అధ్యక్ష, గౌరవ సహచర శాసనసభ్యులు డా. గీతారెడ్డి గారు, రామ్మోహన్ గారూ, చెప్పిన విషయాలతో ఏకీభవిస్తూ, తమ ద్వారా గౌరవ పరిశ్రమల శాఖా మాత్యులకు నా విజ్ఞప్తి ఏమిటంటే తెలంగాణకే తలమానికమైన సిర్‌పూర్ కాగజ్‌నగర్ మిల్లును త్వరలోనే తిరిగి తెరిపించే ఏర్పాటు చేయాలని వారిని కోరుతున్నాను. నా కన్నా ముందు మాట్లాడిన సభ్యులు చెప్పినట్లుగా నిజాం ప్రభుత్వ పరిపాలనలో మొదలైన ఈ సిర్‌పూర్ కాగజ్ నగర్ ఊరు పేరు సిర్‌పూర్ అయినప్పటికీ, అక్కడ కాగితం తయారీ పరిశ్రమ రావడం వల్ల సిర్‌పూర్ కాగజ్ నగర్ పేరుతో ఊరు వెలిసిందనే మాటను నేను మనవి చేస్తున్నాను. దాదాపు 2,000 మంది ఔట్‌సోర్సింగ్‌లోను, 1,650 మంది పర్మినెంట్ కార్మికులు, 500 మంది ఆఫీస్ స్టాఫ్‌తో అక్కడ ఒక టౌన్‌షిప్ డెవలప్ అయిందనే మాటను మనవి చేస్తున్నాను. నా దగ్గర ఉన్న సమాచారాన్ని చూస్తే ఆశ్చర్యంగా ఉంటుంది. ఈ ఇండస్ట్రీకి చాలా గొప్ప గొప్ప అవార్డులు వచ్చాయి. గౌరవ మంత్రి వర్యులకు తెలియదని కాదు. కానీ గౌరవ సభ్యులకు తెలియాలనే ఉద్దేశంతో కూడా తమరి ద్వారా చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. Sirpur Paper Mills got 1st prize National Service Award for the year 2013. It also got 1st prize National Energy Conservation Award for the year 2012. It also got Award for the Best Environment Practices in the year 2012. ఇంత మంచి అవార్డులు సాధించిన ఇంత గొప్ప ఇండస్ట్రీ మూత పడడానికి కారణం ఏమిటో శోధించాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారికి నేను మనవి చేస్తున్నాను. ఆ రోజు నిజాం ప్రభు హైదరాబాద్ నగరంలో అవసర మయ్యే పేపరు తయారు చేయడానికి ఏర్పాటు చేసిన ఈ పేపరు మిల్లు దాదాపుగా 5,000 మంది కార్మికులకు ప్రత్యక్షంగాను, కొన్ని వేల మందికి పరోక్షంగా ఉపయోగపడుతున్న దాన్ని కేవలం మోడ్రనైజేషన్ పేరుతో రూ. 300 కోట్లు అప్పు తీసుకుంటే, మోడ్రనైజేషన్ ఎటు పోయిందో కానీ దాని మీద వడ్డీలు మాత్రం పెరిగి రూ. 422 కోట్లకు ఈ రోజు అప్పులు పెరిగిపోయాయి. దాన్ని వేలం వేయడానికి ఈ సంవత్సరం ఫిబ్రవరి 16వ తేదీ నాడు వారు డేట్ కూడా నిర్ణయిస్తే ఎవరూ ముందుకు రాలేదన్న మాట వింటున్నాము. మన హోం శాఖ మంత్రి గారు నాయిని నర్సింహారెడ్డి గారు లేబర్ లీడర్‌గా యూనియన్ తరపున ఎలక్ట్ అయి, రూలింగ్ పార్టీలో వారు మంత్రిగా ఉండి కూడా దాన్ని ఓపెన్ చేయించలేక పోతే మనకు అవమానకరమే. దీనికి బెస్ట్ మేనేజ్‌మెంట్ అవార్డు కూడా రావడం జరిగింది. ఇలాంటి ఫ్యాక్టరీలో ఎక్కడ తప్పు జరిగిందో దయచేసి తమరు ఒక్కసారి ఆలోచించి సాధ్యమైనంత త్వరగా దీన్ని తెరిపించడానికి ప్రయత్నం చేయాలి.

**శ్రీ దుర్గం చిన్నయ్య (బెల్లంపల్లి):–** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లోని ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న ప్రతిష్టాత్మకమైన సిర్‌పూర్ పేపర్ మిల్లు మూత పడ్డాక అక్కడున్న శాసనసభ్యులు కోనేరు కోణప్ప గారు ఎక్కని కొండ లేదు. మొక్కని బండ లేదు. ఆయన ఎమ్.ఎల్.ఏ. అయినప్పటి నుంచి కాలికి బట్ట కట్టకుండా ఎన్నోసార్లు మధ్యాహ్నం భోజనం కూడా చేయకుండా పలు మార్లు ముఖ్యమంత్రి గారిని, అలాగే పరిశ్రమల శాఖ మంత్రి గారు కె.టి.ఆర్. గారిని కలిసి చీకట్లో మ్రగ్గుతున్న కార్మికుల జీవితాలు బాగుపడాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తున్న సందర్భంలో అక్కడ శాసనసభ్యులు, జిల్లాకు చెందిన మంత్రులు జోగు రామన్న గారు, ఇంద్ర కరణ్ రెడ్డి గారు, కె.టి.ఆర్. గారు సుమారుగా పది సార్లు బ్యాంకు అధికారులతో, పరిశ్రమల సి.ఇ.ఓ.లతో చాలా మందితో మీటింగ్‌లు పెట్టుకోవడం జరిగింది. తప్పకుండా మూతపడిన సిర్‌పూర్ పేపర్ మిల్లును తెరవాడినికి శతవిధాల ప్రయత్నం చేస్తున్నామని ముఖ్యమంత్రి గారు కూడా చాలాసార్లు మా జిల్లా ఎమ్.ఎల్.ఏ.లతో కూడా చెప్పడం జరిగింది. మా మంత్రి కె.టి.ఆర్. గారు 4 సార్లు ఢిల్లీ వెళ్లి అక్కడున్న ప్రతినిధులతో మాట్లాడి దాన్ని తెరిపించి అందులో పని చేసిన కార్మికుల జీవితాలు బాగు పడడానికి ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేస్తోంది. మా మంత్రి వర్యులు, ముఖ్యమంత్రి

గారు ఆ పేపరు మిల్లును తిరిగి తెరిపించే విధంగా ప్రయత్నం చేస్తారని మేము ఆశ పడుతున్నాము.

**శ్రీమతి కోవా లక్ష్మి (ఆసిఫాబాద్):–** ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మా కొమురంభీమ్ జిల్లాలో ఉన్న సిర్పూర్ కాగజ్‌నగర్ పేపర్ మిల్లులో దాదాపు 3వేల మంది కార్మికులు పని చేసే వారు. ఈ రోజు వాళ్లు చాలా దయనీయ పరిస్థితుల్లో కూలీ నాలీ పనులు చేసుకుని బ్రతుకుతున్నారు. మన ముఖ్యమంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి గారు, గౌరవ నీయులు కె.టి.ఆర్ గారు, జిల్లా మంత్రులు అక్కడి స్థానిక శాసన సభ్యులు కోనేరు కోనప్ప గారు ఆ పేపరు మిల్లును తిరిగి ప్రారంభించడానికి చాలా ప్రయత్నం చేస్తున్నారు. గత ప్రభుత్వాలు ఉన్నప్పుడు ఆ పేపరు మిల్లు యజమాని 3, 4 సంవత్సరాల నుంచి చెప్పుకుంటూ వచ్చాడు. ప్రభుత్వాలు సహకరిస్తే నేను కొనసాగిస్తాను, నాకు సహకరించండని, అడిగినప్పటికీ గత ప్రభుత్వాలు సహకరించకపోవడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందని నేను మంత్రి వర్యులకు తెలియజేస్తున్నాను. గతంలో ఉన్న ప్రభుత్వాలు చేయబట్టే ఈ రోజు పేపరు మిల్లు యజమాని ఆ సంస్థను మూసి వేయడం జరిగింది. మన పరిశ్రమల శాఖ మంత్రి గారు తప్పకుండా దీని మీద చర్యలు తీసుకొని ఆ పేపరు మిల్లును తిరిగి ప్రారంభించాలని కోరుతున్నాను.

**11.10 ఉ.** కాబట్టి గతంలో ఉన్న ప్రభుత్వాలు చేయబట్టే ఈ రోజు ఆ పేపర్ మిల్ యజమాని మూసి వేయడం జరిగింది. పరిశ్రమల శాఖామాత్యులు తప్పకుండా దీని మీద చర్య తీసుకొని, ఆ పేపర్ మిల్లును తెరపిస్తారని నేను కోరుతున్నాను.

**శ్రీ టి. జీవన్ రెడ్డి:–** అధ్యక్షా, ఉత్తర తెలంగాణ రాష్ట్రానికే తలమానికమైనటువంటి సిరిపూర్ పేపర్ మిల్లు. చిన్నారెడ్డిగారు చెప్పిన విధంగా 2012–13 వరకు ఈ మిల్లు అవార్డులను పొందింది. 2014వ సంవత్సరం వచ్చే నాటికి యాజామాన్య కుట్ర వల్ల , నిర్లక్ష్యం వల్ల మూతపడడం జరిగింది. దానిపై చేసిన అప్పులు ఏ విధంగా రాబట్టుకొని మిల్లు నుండి వైదొలగాలనే ఆలోచనతో యాజమాన్యం చేసినట్లుగా భావించవలసి వస్తుంది. కారణమేదైనా ఈ రోజు కార్మికులు రోడ్డున పడ్డారు. దాదాపు రెండు సంవత్సరాలైంది. రెండు సంవత్సరాల కాలంలో దాదాపు పదకొండు మంది ఆత్మహత్యలే కాని వివిధ రుగ్మతలతో చనిపోవడం జరిగింది. గౌరవ మంత్రిగారు ప్రభుత్వ పరంగా రివైవ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఐడిబిఐ మార్గదర్శకాలకు అనుగుణంగా రివైవ్ చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. It will take more time also. ఈ మధ్యకాలంలో తాత్కాలికంగా పని చేసిన కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడానికి till revival of the factory ఇందులో పని చేసే వారికి ఉపాధి కల్పించడానికి, జిల్లా కలెక్టర్‌గారికి ఆదేశాలు జారీ చేసి, ఏ విధంగానైనా వారికి ఉపాధి కల్పించాలి. ఆ విధంగా మీరు చర్యలు చేపట్టాలని నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

వాస్తవంగా గౌరవ మంత్రిగారు , నేను పూర్వం కరీంనగర్ జిల్లా వాస్తవ్యులము. ఈ రోజు జిల్లాల పరంగా చూస్తే నేను జగిత్యాల జిల్లాకు, మంత్రిగారు సిరిసిల్లా జిల్లాకి చెందిన వారము. పూర్వం కరీంనగర్ జిల్లాలో ఉన్న ఏకైక షుగర్ ఫ్యాక్టరీ నిజాం షుగర్ ఫ్యాక్టరీ. దానిని కూడా రివైవ్ చేయాలి. మూత పడ్డ ఫ్యాక్టరీని తెరిపించాలని, గత సమావేశంలో అవసరమైతే అఖిల పక్ష కమిటీ వేసి రైతుల ద్వారా నడిపించలని లేక ఏ విధంగా నడిపించాలనే దాని గురించి పరిశీలించాలని కోరుతున్నాను. ఇంత వరకు అఖిల పక్ష కమిటీ వేయలేదు. మూత పడి సంవత్సరం దాటి పోయింది. ఈ సంవత్సర కాలంలో మిషనరీ అంతా తుప్పు పట్టిపోతుంది. అందులో పని చేస్తున్న కార్మికులు ఉపాధి కోల్పోవడం కాక లక్షలాది ఎకరాలు సాగుచేసుకునే రైతులు కూడా నష్టపోతున్నారు. కార్మికులు, రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**శ్రీ కె. తారక రామారావు:–** సిర్పూర్ పేపర్ మిల్లు గురించి గౌరవ శాసనసభ్యులందరి ఆవేదనతో ఏకీభవిస్తున్నాను. సిరిపూర్ పేపర్ మిల్లు హైదరాబాద్ సంస్థానంగా ఉన్న సమయంలో ఏర్పడ్డ మిల్లు ఇది. తదనంతరం దాదాపు దశాబ్దాలపాటు లాభాలతో నడిచింది. గౌరవనీయులు చిన్నారెడ్డిగారు, చిన్నయ్యగారు చెప్పిన విధంగా ఈ మిల్లు చాలా అవార్డులు గెలుచుకుంది. సమస్య ఎక్కడ మొదలైందంటే, చాలా కాలం ఈ సంస్థను బిర్లా యాజమాన్యం వారు నడిపారు. తదనంతరం బిర్లాలకు, పోతేదార్‌లతో వివాహ పరంగా బంధుత్వం ఏర్పడింది. తరువాత వారు పోతేదార్లకు యాజమాన్యాన్ని ట్రాన్స్‌ఫర్ చేశారు. రంజన్‌కుమార్ పోతేదార్, దేబాషీస్ పోతేదార్ అనే వ్యక్తులకు యాజమాన్యాన్ని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. పోతేదార్స్ తీసుకున్నప్పటి నుండి సమస్య ప్రారంభం అయింది. ఆ సంస్థను పోతేదార్స్ నాన్ సీరియస్‌గా ఉన్నారు. బిర్లాలు నడిపినంత శ్రద్ధతో పోత్‌దార్స్ నడపలేదు.

పేపర్ మిల్ అంటే మెషినరీ ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ చేసుకుంటూ, ఎఫిషియెన్సీ పెంచుకుంటూ ప్రపంచంతో పోటీ పడవలసిన పరిస్థితి ఉంటుంది. ఆ మిల్లును బాగా ఇంప్రూవ్ చేస్తామని వారు ఐడిబిఐ, ఆంధ్రాబ్యాంక్, కెనరాబ్యాంక్, ఎస్‌బిహెచ్ కన్సార్టియంలతో లోన్ తీసుకొన్నారు. ఆ లోన్‌ను సక్రమంగా

వినియోగించుకొని మెషినరీని అప్‌గ్రేడ్ చేయించి ఉంటే ఏ సమస్య వచ్చి ఉండేది కాదు. కాని దురదృష్టం ఏమిటంటే, వీళ్లు నాన్ సీరియస్‌గా ఉండడం వల్ల ఆ డబ్బులను పూర్తి స్థాయిలో ఆ ఇండస్ట్రీ ఆధునికీకరణ కాకుండా, ఆ డబ్బును వేరే వాటికి వినియోగించడం వల్ల ఈ రకమైన పరిస్థితి ఏర్పడింది.

జీవన్ రెడ్డిగారు ఒక మాట అన్నారు. ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది, నేను కాదన లేదు, కొంత సమయం పట్టవచ్చు కాదనలేదు, కాని యాజమాన్యం చేసిన పనిని ఖచ్చితంగా కుట్రగానే చూడాలన్నారు. we also believe. యాజమాన్యం అనుసరమైతే కొత్త రాష్ట్రం ఏర్పడిన దరిమిళా, కొత్త ప్రభుత్వం నుండి అదనపు రాయితీలు తీసుకోవాలనే ఆలోచన హిడెన్ ఎజెండా ఉన్నట్టుగా మాకు అనిపించింది.

ఈ రాష్ట్రం జూన్ 2, 2014 నాడు ఏర్పడింది. అంటే సరిగ్గా సగం సంవత్సరం గడిచిపోయిన తరువాత మేము అధికారంలోకి వచ్చాము. కేవలం మూడు నెలల తరువాత 28.9.2014 నాడు ఈ కంపెనీ మూత పడింది. అప్పటికి మేము అధికారంలోకి రాకముందు దాదాపుగా మూతపడే స్థితికి వచ్చింది. మేము వచ్చిన తరువాత ఆ ఫార్మాలిటీ డిక్లేర్ చేశారు. కొత్త ప్రభుత్వాన్ని కూడా లొంగదీసుకొని కొంత రాయితీలు తీసుకోవాలనే ప్రయత్నం చేశారు. జూపల్లి కృష్ణారావుగారు పరిశ్రమల మంత్రిగా , చీఫ్ సెక్రటరీతో కలిసి ఉన్నప్పుడు యాజమాన్యాన్ని పిలిచి సమావేశం పెట్టారు. వారి కోరికలు అనంతంగా ఉన్నాయి. అన్ని రుణాలను మాఫీ చేసినట్లయితే కంపెనీని ముందుకు తీసుకుపోతామన్నారు. రాబోయే రోజులలో మీ ప్లాన్ ఏమిటంటే చెప్పలేకపోయారు. దానిని బట్టి మాకేమి అర్థం అయిందంటే వారు నాన్ సీరియస్‌గా ఉన్నారని, ఆలోచనా విధానం సక్రమంగా లేదనిపించింది. మీరు సీరియస్‌గా లేరని, మీరు ఒక కార్యచరణతో వచ్చి, ఒక అండర్‌టేకింగ్ ఇస్తే చేస్తామని, దీని మీద మూడు వేల మంది పై చిలుకు కార్మికుల కోసం ప్రభుత్వం చేస్తుందని, ఒక యజమాని కోసం పెట్టుబడిదారు కోసం చేయడం లేదని, కార్మికుల కోణంలో ఆలోచిస్తున్నాము కాబట్టి మీకేది కావాలంటే అది ఇస్తాము, రాబోయే పది సంవత్సరాల కార్యాచరణ చెబితే చేస్తామని చెప్పాము. వారు చెప్పలేకపోయారు. వారు కమిట్ అవలేదు. వారు తప్పించుకునే ప్రయత్నం చేశారు. మేము కూడా వారికి గట్టిగా చెప్పాము. లేని పక్షంలో ప్రభుత్వాన్ని నిందించే పరిస్థితి వస్తుందని, రాయితీలు ఇచ్చిన తరువాత ఎందుకు నడపలేదనే మాట వస్తుందని చెప్పాము. కాని వాళ్లు ముందుకు రాలేదు. మూడు నెలల తరువాత యూనిట్ మూతపడింది. అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది.

గౌరవ శాసనసభ్యులు కోనేరు కోనప్పగారు ఒక ఎమ్ఎల్ఏగా అంత తాపత్రయపడడం, తన నియోజక వర్గంలోని కార్మికుల కోసం తపిస్తున్న విధానం గురించి వారిని అభినందించాలి. ఎప్పుడు ముఖ్యమంత్రిగారిని కలిసినా, పరిశ్రమల శాఖ మంత్రిగారిని కలిసినా ఆయన మా పేపర్ మిల్లును తెరిపించమని, నేను అందులో నుండి వచ్చినవాడిని, వేల మంది కార్మికులు ఆ కంపెనీ మీద డిపెండ్ అయ్యారని, వారికోసం, ఆయన కాలికి బలపం కట్టుకుని తిరుగుతూ అడుగుతున్నారు. ఇప్పటికి యాభై సార్లు రకరకాల సందర్భాలలో యాజమాన్యంతో, ఇతరులతో కంపెనీ తెరిపించే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. వారి ఒత్తిడి మా మీద చాలా ఎక్కువగా ఉంది. ఆ ఉద్దేశ్యముతోనే గౌరవ చీఫ్ సెక్రటరీగారి నేతృత్వంలో మనం 24.9.2015నాడు ఒక సమావేశం పెట్టాము. బ్యాంకర్స్‌తో ఆ పరిశ్రమ యాజమాన్యంతో బ్యాంకర్లకు విజ్ఞప్తి చేశాము. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ఆప్షన్ ఇవ్వమని, రూ.299కోట్లు అవుతుందని, ప్రభుత్వం వైపు నుండి ఎంతో కొంత రాయితీల రూపంలో సహకరిస్తామని చెప్పడం జరిగింది.

అప్పటి మంత్రి జూపల్లి కృష్ణారావుగారు ఆ యాజమాన్యంతో రెండు సమావేశాలు నిర్వహించారు. తరువాత ఎమ్ఎల్ఏగారి ఆధ్వర్యంలో వివిధ సంస్థలతో మాట్లాడడం జరిగింది. ముఖ్యమంత్రిగారు మన ఇన్వెస్టర్ సమిట్‌కి ఐటిసి ఛైర్మన్ దేవేశ్వర్‌గారు వస్తే వారికి కూడా చెప్పాము. అది రెడీగా ఉందని, 592 ఎకరాల ల్యాండ్ ఉందని, లో హ్యాంగింగ్ ఫ్రూట్ మీరు తీసుకున్నా బాగానే ఉంటుంది, తీసుకోమని కోరాము. ఐటిసి ఒక టీమ్‌ను కూడా పంపింది. రకరకాల ప్రయత్నాలు చేస్తున్నాము.

ప్రభుత్వం తరపున ఏమి ఇచ్చారని జీవన్ రెడ్డిగారు అన్నారు. అక్టోబర్ నెలలో మూతపడే పరిస్థితి వచ్చినప్పుడు అప్పటికి ఉన్న పవర్ సబ్సిడీ రూ.5.85కోట్లు ఒకటేసారి ఇచ్చాము. మరల దాని వల్ల ఇబ్బంది కాకూడదనే ఉద్దేశ్యముతో బ్యాంక్ ఇంట్రెస్ట్ కట్టారు. నవంబర్, 2015లో పవర్ సబ్సిడీ రూ. 2.19 కోట్లు వారికి ఇచ్చాము. అది వెంటనే ఎంప్లాయిస్‌కి శాలరీ ఏరియర్స్ అడ్జస్ట్ చేశాము. ఇప్పటి వరకు పాస్పెల్ అనే జెకోస్లోవేకియా కంపెనీ అదే రకంగా ఐటిసి , జె.కె. పేపర్స్, రిద్ధి సిద్ధి అనే కంపెనీ , బంగూర్స్‌కు సంబంధించి వెస్కోస్ పేపర్ మిల్ కంపెనీలతో ప్రధానమైన ఇంటర్నేషనల్, నేషనల్ కంపెనీలతో నేను, నేరుగా స్వయంగా వారందరితో చర్చలు జరిపాను. గౌరవనీయులు గీతారెడ్డిగారు మాట్లాడుతూ ఆఫ్‌సెట్ ప్రైస్ చాలా ఎక్కువగా పెట్టారు. మీరు ఆక్షన్ అంత పెడితే ఎవరు వస్తారని అన్నారు.

**11.20 ఉ.** బ్యాంకర్స్‌ను పిలిచి ఆ విషయం చెప్పాను. Madam, you know there is a procedure to be followed

where they have to go through a few rounds of auction before they can engage in a direct dialogue with the prospective investors. Ultimately, అధ్యక్షా, మీ ద్వారా గౌరవ సభ్యులకు, గౌరవ ప్రజలకు కూడా తెలియజేస్తున్నాను. సిర్‌పూర్ పేపర్ మిల్ విషయంలో We are committed. We will 100 per cent try and revive it. I am going on record. We will do every thing in our capacity to revive it. ఇప్పటికే అడ్వాన్స్‌డ్ స్టేజ్ ఆఫ్ డిస్కషన్‌లో ఉన్నాము. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రామగుండం ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌ని, కేంద్రప్రభుత్వ సహకారంతో రివైవ్ చేశాము. అందులో రాష్ట్రప్రభుత్వం 11 శాతం వాటా తీసుకున్నాము. ఈక్విటీ తీసుకొని రివైవ్ చేశాము. ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన మంత్రి జోగు రామన్న గారు, సీసీఐ ముూసివేతకు సంబంధించి, కేంద్రప్రభుత్వానికి లిఖితపూర్వకంగా లేఖ ఇచ్చారు. ఆర్.ఎఫ్.సి.ఎల్‌ని ఏ విధంగా అయితే రివైవ్ చేయడం జరిగిందో ఆ విధంగా సి.సి.ఐని రివైవ్ చేద్దామని కేంద్రానికి లేఖ పంపడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉందని చెప్పాము. కమలాపూర్ బిల్ట్ విషయంలో రూ. 30/ కోట్ల రాయితీ ఇస్తూ జీఓ కూడా ఇచ్చాము. ఆ ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని ముందుకు రమ్మని చెప్పాము. అక్కడ కూడా ప్రతిష్టంబన ఉంది. గీతారెడ్డి గారు మాట్లాడుతూ ముడిసరుకు చాలా ముఖ్యం అని అన్నారు. ఫారెస్ట్ బ్లాక్, యూకలిప్టస్ ట్రీస్, వుడ్ పల్ప్ రెడీగా ఉంది, ఇస్తాము, 7000 హెక్టార్లలో ఆదిలాబాద్ జిల్లాలో వారికి, ఆ బ్లాక్ ఇవ్వడానికి నేను, ఫారెస్ట్ మినిస్టర్ గారు చొరవ తీసుకున్నాము. వుడ్ పల్ప్ రెడీగా ఉందని చెప్పాము. వాటర్ సప్లై, పవర్ సబ్సిడీ ఇస్తాము అని చెప్పాము. కొత్తగా ఒక పరిశ్రమ పెడితే ఏ రాయితీలైతే టీఎస్‌ఐపాస్ ద్వారా ఇస్తున్నామో, ప్రతి ఒక్కటీ మీకు కూడా ఇస్తామని ఇంద్రకరణ్ రెడ్డి గారు, నేను, జోగు రామన్న గారు సమావేశం పెట్టి మరీ వారికి చెప్పాము. RFCL, CCI, బిల్ట్, పేపర్ మిల్ విషయంలో ఏ రకంగా ముందుకు వెళ్తున్నామో ఈ ఫ్యాక్టరీ విషయంలో కూడా అదే రకంగా ముందుకు వెళ్తామని మనవి చేస్తున్నాను. అదే రకంగా గౌరవనీయులు జీవన్‌రెడ్డి గారు ప్రశ్నతో సంబంధం లేకపోయినప్పటికీ నిజాం షుగర్స్ విషయాన్ని ప్రస్తావించారు. గౌరవ ముఖ్యమంత్రి గారు పోయిన సమావేశాలలో చాలా స్పష్టంగా చెప్పారు. మళ్లీ నేను పునరుద్ఘాటిస్తున్నాను. నిజాం షుగర్స్ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు పోయిన సమావేశంలో ఏమి చెప్పారంటే, రైతులు గనుక సహకార సంఘంగా ఏర్పడి, కోఆపరేటివ్ పద్ధతిలో ముందుకు వచ్చినట్లయితే, ఆ సంఘానికి జీవన్‌రెడ్డి గారిని ఛైర్మన్‌గా పెట్టి అయినా సరే ముందుకు వెళ్తాము. We are committed sir. ఇందులో నేను రాజకీయాలు మాట్లాడదలచుకోలేదు.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీ టి. జీవన్‌రెడ్డి చే అంతరాయం)

కాదు సార్, సీయం గారు ఏమి చెప్పారంటే. You misunderstood him. I will clarify later. You misunderstood him. What he was proposing was వారు ఏం సూచించారంటే, జీవన్ రెడ్డి గారు ఆ ప్రాంతం నుండి శాసనసభ్యునిగా ఉన్నారు, వారు ప్రతిపక్షపార్టీ శాసనసభ్యుడైనప్పటికీ, వారి మీద ఉన్న గౌరవంతో, రైతుల సహకార సంఘానికి ఛైర్మన్‌గా వారు ఉన్నా, వారి ఆధ్వర్యంలోనే ఆ ఫ్యాక్టరీని పునరుద్ధరిస్తామని అన్నారు. ఇంకొక మాట కూడా ముఖ్యమంత్రి గారు చెప్పారు. మీకు ఆషామాషీగా దాన్ని అప్పజెప్పము, పరిస్థితిని క్లీనప్ చేసి మరీ ఇస్తాము, అవసరమైతే రూ. 100/ కోట్లు పెట్టుబడి పెట్టి, డెట్ అవుట్‌స్టాండింగ్ ఏదైతే ఉందో, దానిని కూడా మంచిగా క్లీనప్ చేసి మరీ మీకు అప్పజెపుతాము, రన్నింగ్ చెయ్యండి, ముందుకు తీసుకెళ్లండి అని చెప్పారు. ఒక సదుద్దేశంతో చెప్పింది తప్ప మిమ్మల్ని ఇరకాటంలో పెట్టాలనో, ఇంకొకటి చెయ్యాలనో కాదు జీవన్‌రెడ్డి గారు. ఆ ప్రాంతాల శాసనసభ్యులు అయిన విద్యాసాగర్ రావు గారు, పద్మాదేవేందర్ రెడ్డి గారు, షకీల్ గారు, మీరు ఆ కార్యక్రమాన్ని ముందుకు తీసుకొస్తే, వెనువెంటనే ప్రభుత్వం డబ్బులు కేటాయించి మీ నేతృత్వంలోనే ఆ ఫ్యాక్టరీని ముందుకు తీసుకెళ్లడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

## విద్యుత్తు సరఫరా కంపెనీల బలోపేతం

ప్రశ్న నెం. 98(2295)

సర్వశ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి, సోమారపు సత్యనారాయణ (రామగుండం), వేముల వీరేశం (నకిరేకల్) – ఇంధన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలోని విద్యుత్ పంపిణీ కంపెనీలను పటిష్టపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉదయ్ పథకం క్రింద కేంద్రప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఈ పథకం క్రింద రాష్ట్ర విద్యుత్ పంపిణీ కంపెనీలకు ఒనగూరే లాభాలు ఏమిటి?

**ఇంధన శాఖ మంత్రి ( శ్రీ జి. జగదీశ్ రెడ్డి ):–**

అ) అవునండీ.

ఆ) తెలంగాణ ప్రభుత్వం 30-09-2015 తేదీ వరకు డిస్కాంలు చెల్లించవలసిన రుణంలో 75 శాతం అంటే రూ. 8922.93 కోట్లను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటుంది. ఇప్పటివరకు డిస్కాంలు గతంలో చెల్లించిన సుమారు 898 కోట్ల రూపాయల వడ్డీ రాష్ట్రపంపిణీ కంపెనీలకు ఆదా అవుతుంది. అంతేకాక, డిడియుజిజెవై, ఐపిడిఎస్, విద్యుత్ అభివృద్ధి నిధి ద్వారా కేంద్రప్రభుత్వం అదనపు నిధులను సమకూరుస్తుంది.

**శ్రీ ఇ. రవీందర్ రెడ్డి:–** అధ్యక్షా, నేను రెండు, మూడు ప్రశ్నలు అడగదలచుకున్నాను. రాష్ట్రవిభజనప్పుడు తెలంగాణ రాష్ట్ర డిస్కామ్స్‌కి సంబంధించి ఎంత అప్పును మనకు ఇచ్చారు. మనం ఉదయ్ పథకంలో జాయిన్ అవుతున్నాము. మనకు ఈ పథకం ద్వారా కేంద్రప్రభుత్వం సహాయం చేసిందా? మనకున్న అప్పులను వారు చెల్లిస్తామన్నారా? తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికి మనకు పవర్ క్రైసిస్ ఉంది. ఆరు నెలల్లో వాటిని పునరుద్ధరించి కంప్లీట్‌గా విలేజెస్‌కు 24 గంటలు, ఇండస్ట్రీస్‌కి 24 గంటలు, రైతులకు 9 గంటల కరెంట్‌ను నిరంతరంగా ఇచ్చుకుంటూ, ఎన్ని ఇబ్బందులైనా, ఎంత ఫైనాన్షియల్ బర్డెన్ అయినా సరే భరించి బయట నుండి విద్యుత్‌ను ఎక్కువ మొత్తంలో కొని రాష్ట్రంలో పవర్‌కట్ లేకుండా చేస్తున్నారు. అందుకు ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా, రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఉదయ స్కీమ్ గురించి మొన్న డిబేట్ జరిగింది. కేంద్రప్రభుత్వం మన అప్పులను తీసుకుంటుందా? మనకు ఏమైనా దాని ద్వారా లాభం కలుగుతుందా? లాభం కలిగితే ఏ మేరకు లాభం చేకూరుతుందో చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ సోమారపు సత్యనారాయణ:–** అధ్యక్షా, సమైక్య పాలనలో తెలంగాణలో కరెంట్ పరిస్థితి చాలా అధ్వానంగా ఉండేది. మన దగ్గర బొగ్గు ఉన్నప్పటికీ, గోదావరి నీళ్లు ఉన్నప్పటికీ, అన్ని వనరులున్నప్పటికీ ప్రాజెక్టులను నిర్మించకుండా, ఆంధ్రా, రాయలసీమ ప్రాంతాలలోనే ప్రాజెక్టులను పెట్టారు. ఆంధ్రప్రదేశ్ ఫార్మేషన్ కంటే ముందు నుండీ తెలంగాణలో కరెంట్ ఉన్నప్పటికీ, మనకు కరెంట్‌ను తక్కువగా ఇచ్చేవారు. ఆ తరువాత బాగా నెగ్లెక్ట్ చేయడం వల్ల డిస్కామ్స్ కూడా బాగా అప్పుల్లో కూరుకుపోవడంతో 2700 మె.వా పవర్ షార్టేజ్ వచ్చింది. ప్రత్యేక తెలంగాణ వస్తే రాష్ట్రం చీకటిమయం అవుతుంది. తెలంగాణ కోసం ఎందుకు కొట్లాడతారని ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు చెప్పారు. అటువంటి సమయంలో దాన్ని ధీటుగా ఎదుర్కొని ఇప్పుడు వ్యవసాయానికి తొమ్మిది గంటలు కరెంట్ ఇచ్చే విధంగా మన ప్రభుత్వం చర్య తీసుకోవడం వల్ల ప్రజలకు ఎంతో ఆనందంగా ఉందని తెలియజేస్తున్నాను. అదే విధంగా దాదాపు 5880 మె.వా పవర్‌జనరేషన్‌ను, అదనంగా, ఈ 2-3 సంవత్సరాలలో మనం సాధించడం జరిగింది. అయినప్పటికీ దాదాపు 1000 మె.వా పవర్ షార్టేజ్ ఉంది. అయినప్పటికీ, ముఖ్యమంత్రి గారు డబ్బుకు వెనకాడకుండా, కరెంట్ కష్టాలు లేకుండా చేసి, ప్రజలకు ఊరట కల్పిస్తున్నారు. డిస్కమ్స్ కూడా ఎఫీషియెంట్‌గా ఉన్నప్పటికీ, పవర్ డిస్ట్రిబ్యూషన్‌లో ప్రాబ్లమ్స్ రావడం, పవర్ కట్స్ రావడం, డిస్ట్రిబ్యూషన్‌లో ఇబ్బంది కలుగడం, పవర్‌లీకేజ్ కావడం వంటివి జరుగుతూ వస్తున్నాయి. ఆ పరిస్థితులను అధిరోహించడానికి ఉదయ్ స్కీమ్‌లోకి జాయిన్ అయ్యాము. మంత్రి గారు చెప్పినట్లుగా రూ. 11,897 కోట్లు అప్పుల్లో డిస్కమ్స్ ఉన్నాయి. ఆ అప్పులో 75 శాతం గవర్నమెంట్ భరించడం హర్షనీయం. నేను మంత్రి గారిని ఒకటే కోరుతున్నాను. కరీంనగర్ జిల్లాలో పెద్దలు ఈటల రాజేందర్ గారు చొరవ తీసుకొని పది కోట్ల రూపాయలు కేటాయించారు. ప్రతి నియోజకవర్గానికి కోటి రూపాయల చొప్పున ఇచ్చి, అక్కడున్న లైన్స్ ఇంప్రూవ్‌మెంట్‌కి , వేలాడుతున్న వైర్లను స్ట్రెంగ్తెన్ చెయ్యడం, ఇళ్లపై నుండి వెళ్తున్న లైన్లను డైవర్ట్ చెయ్యడం, ఈ రకంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ఇంప్రూవ్‌మెంట్ కోసం ప్రయత్నం చేస్తున్నారు. డిస్కమ్స్‌లో ఇంప్రూవ్‌మెంట్ వచ్చింది. రూ. 890/ కోట్లు వడ్డీ చెల్లించాల్సిన బాధ్యత తగ్గిపోయింది. ప్రజలకు చాలా ఇబ్బందులున్నాయి. ఇళ్లపైనుండి వెళ్తున వైర్లతో కరెంట్ షాక్స్ రావడం వంటివి జరుగుతున్నాయి. కరెంట్ లీకేజెస్ బాగా ఏర్పడి, నష్టాలు రావడం జరుగుతుంది కాబట్టి వీటిని ఏ ఏరకంగా ఇంప్రూవ్ చేస్తారు? డిస్కామ్స్ ఎఫీషియెన్సీని పెంచి పవర్ ఫెల్యూర్ లేకుండా ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో మంత్రి గారు చెప్పాలని అడుగుతున్నాను.

**11.30 ఉ.**

**శ్రీ వేముల వీరేశం:–** అధ్యక్షా, ఉదయ్ స్కీంలో చేరిన తరువాత మన రాష్ట్ర విద్యుత్ సంస్థలకు కేంద్రప్రభుత్వం ఏమైనా అదనంగా నిధులు ఇవ్వడం జరిగిందా? ఇస్తే దానికి సంబంధించి ఏ రూపకంగా ఇచ్చిందనే వివరాలు తెలపాల్సిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి మన విద్యుత్ సంస్థలకున్న అప్పు ఎంత? ఇప్పుడు మన విద్యుత్ సంస్థల పరిస్థితి ఏమిటి అనే వివరాలు తెలుపాలని కోరుతున్నాను. అలాగే రాష్ట్రంలో విద్యుత్ సంస్థల భారాన్ని కేంద్ర ప్రభుత్వమేమైనా తీసుకున్నదా అనే విషయాలను చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ జి. జగదీష్ రెడ్డి:–** అధ్యక్షా, గౌరవసభ్యులు రవీందర్‌రెడ్డి గారు, సోమారపు సత్యనారాయణ గారు, వేముల వీరేశం గార్లు

దాదాపుగా ఒకటే తరహా ప్రశ్నలు అడిగారు. తేదీ. 2.6.2014న అంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రోజుకి ఉన్న అప్పు రూ.10,864 కోట్లు. ఆ తరువాత ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ఉదయ్ పథకంలో చేరడం ద్వారా కేంద్రం నుంచి వచ్చే రాయితీలకు సంబంధించి కొన్ని ప్రశ్నలు అడిగారు. వాస్తవానికి నేను మళ్లీ గత చరిత్ర జోలికి పోను. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారికి ముందునుంచే విద్యుచ్ఛక్తిపైన ఒక అవగాహన ఉన్నందున వెంటనే తగు చర్యలు తీసుకొని సమర్థులైన అధికారులను నియమించడం ద్వారా ఎలాంటి జాప్యం లేకుండా వారికి పూర్తిస్థాయిలో అధికారాలు అప్పజెప్పి విద్యుత్‌ను పునరుద్ధరించడానికి, విద్యుత్ రంగంలో అభివృద్ధి సాధించడానికి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవాలనుకుంటే అటువంటి చర్యలు తీసుకోమనే స్వేచ్ఛను వారికి కల్పించినందున వెంటనే ఉపశమనాన్ని కల్గించాయి.

అదే సందర్భంలో ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు. వేసవిలో తెలంగాణ రైతు 50 సంవత్సరాలుగా నష్టపోయింది చాలు, ఒక్క ఎకరం పొలం కూడా ఎండిపోవడానికి వీలు లేదు, ఎండాకాలంలో ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది నాకు తెలియదు, కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఎక్కడ విద్యుత్ అందుబాటులో ఉంటే అక్కడ కొనుగోలు చేయండి, ఎంత ధర అయినా సరే చెల్లించడానికి సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రిగారిచ్చిన ఆదేశాల మేరకు విద్యుత్‌ను కొనుగోలు చేసి రైతాంగానికి ఆరు గంటల విద్యుత్‌ను అందించారు. అంతటితో గౌరవ ముఖ్యమంత్రిగారు సంతృప్తి చెందకుండా ఆరు గంటల విద్యుత్ సరఫరా చేశారని సంతోషిస్తున్నారు, నాకైతే అది సంతృప్తిగా లేదు, కనీసం 12 గంటలైనా ఇచ్చే ప్రయత్నం చేయమని వారు చెబితే అది అంత తొందరగా సాధ్యమయ్యేది కాదు కాబట్టి కనీసం 9 గంటల విద్యుత్ అందించడానికి ప్రయత్నం చేస్తామని అధికారులు ముఖ్యమంత్రి గారిని రిక్వెస్ట్ చేశారు. ఆ ప్రయత్నాలు మొదలు పెట్టినప్పుడు విద్యుత్ దొరికినా సరఫరా చేయడానికి ట్రాన్స్‌మిషన్ లైన్లు లేవు, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థ లేనందున ఇబ్బంది అవుతున్నదని అప్పుడున్న పరిస్థితులలో ఆరేడు మెగావాట్ల కంటే ఎక్కువ విద్యుత్‌ను సరఫరా చేసే పరిస్థితి లేదని అధికారులు తెలిపారు.

అటువంటి పరిస్థితులలో వెంటనే ట్రాన్స్‌మిషన్ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ లైన్లు, సబ్‌స్టేషన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లు పెంచాల్సిన అవసరమొచ్చి గడచిన రెండున్నర సంవత్సరాల కాలంలో డిస్కంలు దాదాపుగా రూ.7,869 కోట్లతో ట్రాన్స్‌కో రూ.5,160 కోట్లు అంటే దాదాపుగా రెండూ కలిపి రూ.13,038 కోట్లతో ట్రాన్స్‌మిషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ సిస్టంను ఇంప్రూవ్ చేయడం ద్వారా ఇప్పుడు అనుకున్న పద్ధతిలో తెలంగాణ రైతాంగానికి 9 గంటల నిరంతర విద్యుత్‌ను ఇవ్వగల్గుతున్నాము. ఈ సందర్భంలో కేంద్రప్రభుత్వం నుంచి కూడా రాష్ట్రానికి కొంత సహాయ సహకారాలు కూడా రావలసి ఉంది. కొంత వచ్చింది. ఉదయ్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. వివిధ రాష్ట్రాలలో ఉన్న డిస్కంలు అప్పుల భారం ఎక్కువై నూతనంగా వారికి అప్పులు లభించే పరిస్థితి లేక మిగతా రాష్ట్రాలలో వాటిని ఎత్తేయాల్సిన పరిస్థితికి వచ్చింది. అటువంటి సందర్భంలో కేంద్రం ఒక వెసులుబాటును కల్పించి రాష్ట్రప్రభుత్వం గనుక అప్పుల భారం తీసుకుంటే బాండ్ల ద్వారా ఆ డబ్బును భర్తీ చేసుకోవడానికి అవకాశమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాలకు వెసులుబాటునిచ్చారు.

ఉదయ్ పథకం ద్వారా కేంద్రప్రభుత్వం నుంచి నేరుగా వచ్చే లాభాలు గానీ గ్రాంట్లు గానీ ఏమీ లేవు. ఉదయ్ పథకమనేది డిస్కం సంస్థలకున్న భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం 75 శాతం తీసుకొని బాండ్ల ద్వారా ఆ డబ్బును భర్తీ చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి మనకొచ్చే అనుమతి, వెసులుబాటు ఒకటున్నది. ఆ పథకంలో మనం కూడా చేరాము. ఈ మధ్యనే రిజర్వ్ బ్యాంకు ఆ బాండ్లను మార్కెట్లో పెడితే మొత్తం దేశంలో ఉన్న 29 రాష్ట్రాలలో మొట్టమొదటి గంటలోనే తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టిన బాండ్లు అమ్ముడుపోయాయి. తెలంగాణ ప్రభుత్వానికున్న క్రెడిబిలిటీనే దానికి నిదర్శనం. కొంత మంది మిత్రులు మాట్లాడుతూ ఉదయ్ పథకంలో మన రాష్ట్రం ఆలస్యంగా చేరిందని చెప్పారు. ఆలస్యంగా చేరినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఈ రెండు సంవత్సరాలలో వచ్చిన క్రెడిబిలిటీకి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు, ఇండస్ట్రీస్ మంత్రిగారు తీసుకున్న చర్యలు భారతదేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామిక వర్గాలలో, వ్యాపార వర్గాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపైన ఉంచిన విశ్వాసానికి నిదర్శనంగా ఉదయ్ పథకంలో చేరి రిలీజ్ చేసిన బాండ్లు ఒకటే గంటలో అమ్ముడుపోయాయని తెలియజేస్తున్నాను.

కేంద్రం నుంచి కూడా గడచిన రెండున్నర సంవత్సరాల కాలంలో మనకు ఎంత అమౌంట్ వచ్చిందని వారు అడిగారు. RAPDRP పథకం పార్ట్ – A, పార్ట్ – B ద్వారా రూ. 1350 కోట్లు రావడం జరిగింది. దాంట్లో రూ. 810 కోట్లు గ్రాంటుగా వచ్చింది, మిగతాది అప్పుగా వచ్చింది. దీంట్లో కూడా అనుకున్న సమయంలో పథకాలను పూర్తిచేస్తే ఇంకొక 15 శాతం గ్రాంటుగా ఇస్తామని చెప్పారు. కాబట్టి అనుకున్న సమయంలోనే దానిని పూర్తి చేయడానికి సమర్థవంతంగా మన డిస్కంలు పనిచేస్తున్నాయి. ఈ రకంగా ఉదయ్ పథకంలో చేరడం ద్వారా ఇంకా కొన్ని అదనపు రాయితీలిస్తామని చెప్పారు. కానీ స్పెసిఫిక్‌గా ఇవ్వలేదు. అందుకే ఆ కరెస్పాండెన్స్‌లో ఎలా బెనిఫిట్

పొందాలనే ప్రయత్నం చేస్తున్నాము. ఎందుకంటే జెన్‌కోకు ఇంకా అదనపు కోల్ ఇస్తామన్నారు. ఎంత ఇస్తారనేది చెప్పమని లెటర్ రాస్తే రూల్స్ ఫ్రేమ్ కానందున అది ఇప్పుడే చెప్పడానికి లేదన్నారు.

అదే విదంగా ఉదయ్ పథకంలో చేరినందుకు 20 శాతం గ్రాంటుగానైనా ఇవ్వమని కరస్పాండెన్స్ చేసినప్పటికీ అది కూడా కేంద్రం ఇవ్వలేమన్నారు. ఈ లోన్స్‌తోబాటుగా ఉన్న రుణాలను మనం వివిధ సంస్థలకు చెల్లించాల్సినవి బిల్లుల రూపంలో పవర్ పర్చేజింగ్‌లోనైనా ఉదయ్ పథకం కింద తీసుకోమంటే సాధ్యం కాదన్నారు కానీ చివరికి కేంద్రప్రభుత్వంతో బార్‌గెయిన్ చేయడం వలన కొంత లాభం జరిగింది. మిగతా సంస్థలన్నీ FRBM పరిధిలో తీసుకుంటే మనం మాత్రం కరస్పాండెన్స్ చేయడం ద్వారా ఈ రాష్ట్రప్రభుత్వాన్ని FRBM పరిధి నుంచి తప్పించి ఉదయ్ పథకంలో చేరడానికి మనకు అవకాశం లభించింది. మిగతా రాష్ట్ర ప్రభుత్వాలకంటే మనకు అదనపు లాభమైందనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: -Now, the question hour is over.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాత పూర్వక సమాధానములు (అనుబంధం–1)

SNQ Question No. 229 Minister for Road & Buildings.

### TODDY TAPPERS ASSOCIATIONS

1--

**2225-Q.-** Sri Ryaga Krishnaiah:- Will the Minister for Prohibition and Excise be pleased to state:

(a) whether it has been brought to the notice that persons other than Gouds are becoming benami members of Toddy Tappers Co-operative societies; if so, the action taken against such persons ; and

(b) whether it has also been brought to the notice that toddy tappers societies in Mahabubnagar District and Twin Cities of Hyderabad are in the control of non Gouds; if so, the steps taken in this regard ?

1--

**2225-A.-** (a) No Sir.

(b) No Sir.

### FUNCTION HALLS WITHOUT PARKING

2--

**2292-Q.-** Sri Jeevan Reddy Thatiparthi, Dr. Jetty Geetha, Sri Tammannagari Ram Mohan Reddy and Dr. G. Chinna Reddy:- Will the Minister for Information Technology & Municipal Administration and Urban Development be pleased to state:

(a) whether it is a fact that large number of function halls in the State are being run without proper vehicle parking facility ;

(b) whether it is a fact that the vehicle are required to be parked on the roads causing great hardships to the normal vehicular traffic;

(c) if so, the measures taken in this regard ?

2--

**2292-A.-** (a) Yes Sir.

There are some old function halls which are not having required parking facility. But permissions to new functions halls is being given duly insisting required parking area as per the Building Rules.

(b) Yes Sir.

(c) Greater Hyderabad Municipal Corporation has conducted special drive in co-ordination with Traffic Police and identified function halls which are not having proper parking facility and issued notices to provide required parking area with in the premises or alternatively, provide parking in the nearby area. Some function halls complied the same. Further action has been initiated by Greater Hyderabad Municipal Corporation against the function halls which have not complied with the parking requirement.

### SKY WAY PROJECTS IN SECUNDERABAD AREA

3--

**2341-Q.-** Sri G. Sayanna:- Will the Minister for Roads & Buildings be pleased to state:

(a) the stage at which sky way projects from paradise Hotel to Kompally and from Jubliee Bus Stand to Shamirpet, stand at present ;

(b) the extent of land to be acquired from Defence Department ; and

(c) the extent of land proposals to be given in lieu of the land so acquired ?

3--

**2341-A.-** (a) The detailed Project Report for Sky way from Jubliee Bus stand to Shamirpet on Rajiv Rahadhari is completed. The DPR for the

Sky way from Paradise to Kompally is not yet started.

(b) The extent of Defence lands required for construction of Sky way from Jubilee Bus station to Shamirpet is 26.55 hectares and for Sky way from Paradise to Kompally is 15.76 Hectares.

(c) As requested by the Hon'ble Raksha Mantri, the Government of Telangana State "In-principle" agreed the proposal of the Govt. of India, to offer alternative land on equivalent value basis in the lieu of Defence lands required subject to valuation of lands, to be determined by the State and Defence Officials. It is under process.

## INCOME TO HMDA IN SHADNAGAR CONSTITUENCY

**4--**

**2403-Q.-** Sri Anjaiah Yelganamoni :- Will the Minister for Information Technology & Municipal Administration and Urban Development be pleased to state:

(a) the income accrued to Hyderabad Metropolitan Development Authority from the villages that are merged with it in 2008 in Kottur, Nandigama and Farooqnagar Mandals of Shadnagar Constituency ;

(b) the amount spent by Hyderabad Metropolitan Development Authority for development of the said areas ;

(c) the number of applications received Building Regularization Scheme and land Regularization Scheme from this area till now ;

(d) the norms followed for regularization of them?

**4--**

**2403-A.-** (a) During the year 2015-16 an amount of Rs. 9.84 crores has been accrued to HMDA from these villages.

(b) The above amount has been spent for development works such as construction of ORR, Radial Roads, plantation etc., which in turn benefits these areas.

(c) Under BRS Scheme, 73 applications and under LRS Scheme 5,667 applications received.

(d) Guidelines issued in G.O.Ms. No. 151, MA & UD (M1) Dept., dt. 2-11-2015 for LRS and G.O.Ms. No. 152, MA & UD (M1) Dept., dt. 2-11-2015 for BRS are being followed. However, due to pendency of Court Case on BRS G.O., no BRS applications are regularized.

## I.T.I. BUILDINGS AT KOTHAGUDEM

**5--**

**2426-Q.-** Sri Venkata Rao Jalagam:- Will the Minister for Home, Labour & Employment be pleased to state:

(a) whether it is a fact that buildings at the Government Industrial Training Institute, Kothagudem are in dilapidated condition ;

(b) if so, the action being initiated for sanction and construction of new buildings ;

(c) whether there is any proposal to shift the Government Industrial Training Institute to University College of Engineering, Kothagudem Campus ?

**5--**

**2426-A.-** (a) No, Sir.

(b) Does not arise.

(c) There is a proposal to shift the ITI to University College of Engineering as the present ITI building falls under open cast mining area.

## MINIMUM WAGES TO SCHEME WORKERS

**6--**

**2466-Q.-** Sri Sunnam Rajaiah :- Will the Minister for Home, Labour and Employment be pleased to state:

(a) whether equal pay for equal work is being implemented as per the Supreme Court orders for the skilled workers working in various schemes introduced by the Central and State Governments;

(b) if so, the wages being paid to the field assistants in I.C.D.S., I.K.P., Mid Day Meal, Asha, R.P. Employment Guarantee Scheme ?

**6--**

**2466-A.-** (a) The orders of the Hon'ble Supreme Court of India does not come under the purview of the Minimum Wages Act, 1948.

(b) Does not arise.

## COMPLETED WORKS UNDER MISSION BHAGIRATHA

**7--**

**2485-Q.-** Sri Challa Vamshichand Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) The extent of works have been completed till to-day under Mission Bhagiratha ;

(b) the total payments made to the contractors till today ;

(c) the total outlay of Mission Bhagiratha ; and

(d) the criteria of mobilizing the funds for taking up the said project ?

7--

**2485-A.-** (a) The project is in brisk progress, the intake structures, WTPs are nearing completion and transmission pipelines 20288 Km. are already laid out of 48919 Km. Till date bulk water supply has reached 1329 habitations under Mission Bhagiratha.

(b) An amount of Rs. 10,311.50 Crores is paid under Mission Bhagiratha with major amounts to the contractors and part amounts to Forest Department, Indian Railways, Revenue Department, GAIL, etc.,

(c) The total outlay of the Mission Bhagiratha project is Rs. 43791.13 Cr to cover entire Telangana State outside ORR.

(d) For implementing such a massive project with huge financial outlay and in order to reach the benefit of safe and sustainable drinking water to the people of the state in a strict time-frame mobilising resources outside the budget by the TDWSCL., has become necessary. This will not only bring immense social benefits to the people of Telangana, but also avoid possible cost over run in the project by implementing in fixed time frame.

The Government vide G.O.Ms.No. 17, PR&RD Department, Dated 30-01-2015 constituted "Telangana Drinking Water Supply Corporation Ltd", to enable mobilization of the requisite funds for implementing the project.

Accordingly, the porject is being implemented by borrowing loans from various financial institutions like NABARD, HUDCO and Commercial Banks with 80% loan and 20% State margin money with a repayment schedule of 12 years after construction period.

## TRANSPORT FACILITY TO ASSISTANT B.C. WELFARE OFFICERS

8-

**2549-Q.-** Sri Srinivas Goud,V. :- Will the Minister for Forest & Backward Classes Welfare be pleased to state:

(a) whether it is a fact that Assistant backward Class Welfare/Social Welfare Officers are controlling and monitoring offices in the jurisdiction of 5 to 10 mandals ;

(b) if so, whether any transport facility being provided to them for this purpose;

(c) if not, whether the Government will consider to provide vehicle to all the Assistant Backward Class Welfare/Social Welfare Officers to have better monitoring ;

(d) if so, the time by which it will be implemented ?

8--

**2549-A.-** (a) Yes, Sir.

(b) No, Sir.

(c) It is not under consideration.

(d) Does not arise.

## REMOVAL OF GRAM SARPANCHES FROM DUTIES

9--

**2652-Q.-** Sri G. Kishan Reddy, Dr. K. Laxman, Sarvasri Chintala Rama Chandra Reddy, N.V.S.S. Prabhakar and T. Raja Singh :- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) the details of Gram Sarpanches who have been removed from the duties for various reasons;

(b) the number of Sarpanches belonging to S.C., S.T., and B.C. Communities who are removed from services till now ?

9--

**2652-A.-** (a) There are (12) Sarpanches removed from duties for various reasons in the State. The details are hereunder.

1. Sri K. Jagannath Rao, Sarpanch (ST) Danthanpally Gram Panchayat, Utnoor (M), Adilabad District.

2. Smt. K. Mangamma, Sarpanch (SC), Bowrampet Gram Panchayat, Quthbullapur (M), Medchal - Malkajgiri District.

3. Smt. P. Balamani, Sarpanch, (SC), Lingampet Gram Panchayat & Mandal, Kamareddy District.

4. Sri B. Devender, Sarpanch, (SC), Yellareddy Gram Panchayat & Mandal, Kamareddy District.

5. Smt. K. Nirmala, Sarpanch (BC), Alair Gram Panchayat & Mandal, Yadadri Bhuvanagari District.

6. B. Jamunabhai, Sarpanch (BC), Chebarthi Gram Panchayat, Markook (M), Siddipet District.

7. Sri T. Gangadhar, Sarpanch (BC), Balkonda Gram Panchayat & Mandal, Nizamabad District.

8. Sri G. Ravi, Sarpanch (ST), Bheemgal Gram Panchayat & Mandal, Nizamabad District (Continued as per the Hon'ble High Court orders).

9. Smt. P. Bhulaxmi, Sarpanch (BC), Gambhiraopet Gram Panhayat and Mandal, Rajanna Siricilla District (continued as per the Hon'ble High Court orders).

10. Sri Deepla Naik, Sarpanch (ST), Kalher Gram Panchayat & Mandal, Sangareddy District (Reinstated as per Govt. orders).

11. Smt. G. Poolamma, Sarpanch (BC), Atmakur-S Gram Panchayat & Mandal, Suryapet District.

12. Smt. B. Prameela, Sarpanch (BC), Nagaram Gram Panchayat, Dharur Mandal, Vikarabad District (Continued as per the Hon'ble High Court orders)

(b) 1. SC Community - (03 members)

2. ST Community - (03 members)

3. BC Community - (06 members)

## BUDGET ALLOCATION TO EDUCATION SECTOR

**10--**

**2232-Q.-** Sri Ryaga Krishnaiah :- Will the Deputy Chief Minister (Education) be pleased to state:

(a) the budget allocations for education sector made in 2014-15; 2015-16 and 2016-17; the amount released and spent therein; and

(b) the year-wise details thereof ?

**10--**

**2232-A.-** (a) Consolidated statement for 2014-15, 2015-16 & 2016-17.

***Rs. in Crores***

| Year | Budget Estimate | Releases | Expenditure |
|---|---|---|---|
| 2014-15 | 10955 | 7311 | 7311 |
| 2015-16 | 11255 | 10947 | 10947 |
| 2016-17 | 10778 | 9325 | 9325 |
| Total | 32988 | 27583 | 27583 |

(b) The year wise details

***Rs. in Crores***

| 2014-15 | | Budget Estimate | Releases | Expenditure |
|---|---|---|---|---|
| | Non-Plan | 7079 | 5252 | 5252 |
| | State Plan | 458 | 400 | 400 |
| | CASP | 3418 | 1659 | 1659 |
| | **Total** | **10955** | **7311** | **7311** |

| 2015-16 | | Budget Estimate | Releases | Expenditure |
|---|---|---|---|---|
| | Non-Plan | 9729 | 8716 | 8716 |
| | State Plan | 547 | 454 | 454 |
| | CASP | 979 | 1777 | 1777 |
| | **Total** | **11255** | **10947** | **10947** |

| 2016-17 | | Budget Estimate | Releases | Expenditure |
|---|---|---|---|---|
| | Non-Plan | 9043 | 7851 | 7851 |
| | State Plan | 1735 | 1474 | 1474 |
| | **Total** | **10778** | **9325*** | **9325*** |

***Releases and Expenditure upto Jan, 2017.**

## RELEASING OF WATER TO LIFT IRRIGATION PROJECTS

**11--**

**2269-Q.-** Smt. Aruna D.K. and Smt. Padmavathi Reddy Nalamada :- Will the Minister for Irrigation be pleased to state:

(a) whether it is a fact that water is being released in two seasons into tanks under various Lift Irrigation projects in the State ;

నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి శాసన సభ నియోజక వర్గ సభ్యులు శ్రీ గడ్డం గంగాధర్ రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ గడ్డం గంగాధర్‌రెడ్డి గారు గ్రామ స్థాయి నుంచి రాజకీయాల్లో ఎదిగారు. 1956 సంవత్సరంలో పర్గల్ సర్పంచ్‌గా రాజకీయాల్లోకి వచ్చారు. 1991 సంవత్సరంలో నిజామాబాద్ ఎమ్.పి.గా గెలుపొందారు. 1998-99 సంవత్సరంలోనూ ఎమ్.పి.గా విజయం సాధించారు. 2001 సంవత్సరంలో టి.ఆర్.ఎస్.పార్టీలో చేరి తెలంగాణ ఉద్యమంలో విస్తృతంగా పాల్గొన్నారు. 2004 సంవత్సరంలో డిచ్‌పల్లి నియోజక వర్గం నుండి ఎమ్.ఎల్.ఏ.గా గెలుపొందారు. నిజామాబాద్ జిల్లాలో పి.ఎఫ్. కార్యాలయం, ఇ.ఎస్.ఐ. దవాఖానా మరియు రేడియో స్టేషన్ ఏర్పాటుకు కృషిచేశారు. తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారు. ఆయన 84వ ఏట మార్చి నెల 20వ తేదీ, 2017న గుండె పోటుతో హఠాన్మరణం చెందారు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని కొద్ది సమయం మౌనం పాటిద్దాం.

(The House then stood in silence for two minutes.)

## చట్టబద్ధమైన తీర్మానం

"చికిత్సాలయ సంస్థల (రిజిస్ట్రేషను మరియు క్రమబద్ధీకరణ) చట్టం, 2010 (2010 సం.పు కేంద్ర చట్టం నెం.23) ను తెలంగాణ రాష్ట్రానికి వర్తింపచేయాలని ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నది"

Dr. C. LAXMA REDDY: Sir, I beg to move:

"That under article 252 (1) of the Constitution of India this House unanimously resolves to adopt the Clinical Establishments (Registration and Regulation) Act, 2010 (Central Act No. 23 of 2010) to the State of Telangana."

MR. SPEAKER: Motion moved. The questions:

"That under article 252 (1) of the Constitution of India this House unanimously resolves to adopt the Clinical Establishments (Registration and Regulation) Act, 2010 (Central Act No. 23 of 2010) to the State of Telangana."

(Pause)

The motion was carried and the Statutory Resolution was adopted.

12.00
మ.

## 2017-2018 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

(ప్రతిపాదించబడినవి)

**SRI TUMMALA NAGESWARA RAO (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER):-** Speaker Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.30,02,45,000/- under Demand No.II (2) – Governor and Council of Ministers."

" That the Government be granted a sum not exceeding Rs.217,72,60,000/- under Demand No.IV (4) – General Administration and Elections."

" That the Government be granted a sum not exceeding Rs.342,75,18,000/- under Demand No.XIX (19) – Information and Public Relations."

**SRI A. INDRAKARAN REDDY (MINISTER FOR HOUSING, LAW AND ENDOWMENTS):-** Speaker Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.623,46,50,000/- under Demand No.III(3) – Administration of Justice."

**SRI TUMMALA NAGESWARA RAO (DEPUTIZING THE MINISTER FOR IRRIGATION & LEGISLATIVE AFFAIRS):-** Speaker Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.96,45,30,000/- under Demand No.I (1) – State Legislature."

**SRI TUMMALA NAGESWARA RAO (DEPUTIZING THE MINISTER FOR FINANCE & PLANNING):-** Speaker Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.15143,34,24,000/- under Demand No.IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statistics."

## కోత తీర్మానముల ప్రతిపాదన (అనుబంధం–2)

## DEMAND No. III ADMINISTRATION OF JUSTICE

Sri Sunnam Rajaiah: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 623,46,50,000/- for Administration of Justice 100/-

న్యాయ శాఖ – కోర్టులలో అన్ని స్థాయిల్లో వున్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 623,46,50,000/- for Administration of Justice 100/-

న్యాయ వాదులు, కోర్టు సిబ్బంది వెల్ఫేర్ ఫండ్ కింద కేటాయిస్తున్న నిధులను వారి సంక్షేమానికే ఖర్చు చేయాలని కోరుతున్న పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 623,46,50,000/- for Administration of Justice 100/-

తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల విభజన అనంతరం జిల్లాకు ఒక్క కోర్టును ఏర్పాటు చేసి, ప్రజలకు కోర్టులు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ.

To reduce the allotment of Rs. 623,46,50,000/- for Administration of Justice 100/-

తెలంగాణ రాష్ట్రంలో లా కోర్సును పూర్తి చేసి, శిక్షణ పొందుతున్న జూనియర్ లాయర్స్‌కు నెలకు 5000/– లు స్కాలర్ షిప్ యివ్వాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 623,46,50,000/- for Administration of Justice 100/-

తెలంగాణ రాష్ట్రంలో కోర్టులలో తగిన సిబ్బంది లేక కేసులు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో పడివున్న – వాటి సత్వర పరిష్కారం కొరకు అవసరమైన సిబ్బంది నియామకం చేయనందుకు నిరసనగా.

## DEMAND No. VI

## GENERAL ADMINISTRATION AND ELECTIONS

Sri G. Kishan Reddy: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 217,72,60,000/- for General Administration of Elections 100/-

రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికి, రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలలో P.M. Sri Narendra Modi గారి ఫోటో పెట్టనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 217,72,60,000/- for General Administration of Elections 100/-

రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తామని, ఉద్యోగ భద్రత, కనీస వేతనం, యితర సౌకర్యాలు కల్పిస్తామని హామీ యిచ్చి 3 సంవత్సరాలు గడుస్తున్నా అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 217,72,60,000/- for General Administration of Elections 100/-

ఎన్నికల్లో అవినీతి విపరీతంగ కొనసాగుతున్నా – ఎన్నికలు జరుగుతున్న పద్ధతుల్లో మార్పు తెచ్చి, అవినీతికి తావులేకుండా కొంత మేరకైనా ఉపయోగపడే దామాషా పద్ధతిన ఎన్నికలు జరపాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 217,72,60,000/- for General Administration of Elections 100/-

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరుప తలపెట్టిన రంగారెడ్డి, హైదరాబాదు, మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎం. ఎల్.సి అభ్యర్థి ఫోటోను బ్యాలెట్‌లో తారు మారు చేసి ఎన్నిక వాయిదా వేసిన తీరుకు నిరసనగా.

## DEMAND No. XI

## FISCAL ADMINISTRATION, PLANNING, SURVEYS AND STATISTICS

Sri G. Kishan Reddy: Sir, I beg to move:

To reduce the allotment of Rs.15143,43,24,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics 100/-

హైదరాబాదు నగరంలో అంబర్‌పేట అసెంబ్లీ పరిధిలోని వందలాది పెద ప్రజల, వృద్ధుల రేషన్ కార్డులు రద్దు చేసినందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah: Sir, I beg to move:

To reduce the allotment of Rs.15143,34,24,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics 100/-

తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో ఉత్పత్తిలో వెనుకబడి వున్నా, రాష్ట్ర జి.డి.పి. 13.7 శాతానికి పెరిగిందని చూపడం, ఏటా రాష్ట్రం అప్పు పెరిగి 1,40,000/– కోట్లకు చేరుతున్నా రాష్ట్రాన్ని బంగారు తెలంగాణా అభివర్ణిస్తూ, ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs.15143,34,24,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics 100/-

తెలంగాణ రాష్ట్రంలో టి. ఆర్. ఎస్. అధికారంలోకి వచ్చిన 33 నెలల కాలంలో దళిత గిరిజనులకు సబ్ ప్లాన్ క్రింద కేటాయించిన నిధులను యితర రంగాలకు డైవర్ట్ చేసి ఖర్చు పెట్టినందుకు – డైవర్ట్ చేసిన నిధులను క్యారీఫార్వర్డ్ చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

## DEMAND No. XIX
## INFORMATION AND PUBLIC RELATIONS

Sri T. Ram Mohan Reddy: Sir, I beg to move:

To reduce the allotment of Rs.342,75,18,000/- for Information and Public Relations 100/-

ప్రభుత్వ అడ్వర్టయిజ్‌మెంట్‌ల నెపంతో పరిమితికి మించి ప్రజాధనాన్ని దుర్వినియోగ పరుస్తున్నందుకు నిరసనగా.

Smt. N. Padmavathi Reddy: Sir, I beg to move:

To reduce the allotment of Rs.342,75,18,000/- for Information and Public Relations 100/-

ప్రభుత్వ అడ్వర్టయిజ్‌మెంట్‌ల జారీలో చిన్న పత్రికలపై వివక్షతను చూపుతున్నందుకు నిరసనగా.

Sri C. Vamshichand Reddy: Sir, I beg to move:

To reduce the allotment of Rs.342,75,18,000/- for Information and Public Relations 100/-

ప్రభుత్వ వెబ్‌సైట్‌లలో వివిధ పథకాల గురించి సమగ్ర సమాచారాన్ని ఉంచనందుకు నిరసనగా.

Sri T. Ram Mohan Reddy: Sir, I beg to move:

To reduce the allotment of Rs.342,75,18,000/- for Information and Public Relations 100/-

వివిధ పత్రికల classificationను సమగ్రంగా చేయనందుకు నిరసనగా.

Smt. N. Padmavathi Reddy: Sir, I beg to move:

To reduce the allotment of Rs.342,75,18,000/- for Information and Public Relations 100/-

జర్నలిస్ట్‌లకు గుర్తింపు కార్డు జారిలో నిబంధనలకు తిలోదకాలను ఇస్తున్నందుకు నిరసనగా.

MR. SPEAKER : Cut Motions moved.

**MR. SPEAKER:-** Demands moved. The Cut Motion Nos.551 to 567 are deemed to have been moved.

Now, discussion on Demands.

## 2017-2018 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ

**శ్రీ టి.రామ్మోహన్ రెడ్డి:- అధ్యక్షా,** పద్దులపై మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు. తెలంగాణ రాష్ట్రంలో హైకోర్టును ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని శాసన సభ్యులందరం, శాసనసభలో తీర్మానం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఎన్నోసార్లు ఢిల్లీకి ప్రత్యేకరైళ్లలో వెళ్లి పార్లమెంట్ ముట్టడి లాంటి కార్యక్రమాల్లో న్యాయవాదులంతా పాల్గొని పోరాటం చేయడం జరిగింది. అదే విధంగా జిల్లా జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు, అందరూ కూడా అమర వీరుల స్థూపం నుంచి గవర్నర్ గారికి రెప్రెజెంటేషన్ ఇవ్వడానికి, దేశంలోఎక్కడా లేని విధంగా న్యాయమూర్తులు రహదారులపైకి వచ్చి పాదయాత్ర చేసిన విషయాలను గమనించాము. అదే విధంగా హైకోర్టు పరిధిలో వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటి సత్వర పరిష్కారం జరగాలంటే, తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది.

కాళేశ్వరానికి జాతీయ హోదా ప్రాజెక్టు రావడానికి అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని చర్చించడం జరిగింది. తప్పకుండా ఈ అఖిలపక్షం ఢిల్లీకి వెళ్లినప్పుడు, తెలంగాణ హైకోర్టు విషయాన్ని ప్రధానమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతున్నాను. గతంలో న్యాయశాఖ మంత్రిగా సదానందగౌడ్ గారు ఉన్నప్పుడు, హైదరాబాద్‌కి వచ్చినప్పుడు మూడు నెలల కాలంలోపు తప్పకుండా తెలంగాణ ప్రాంతానికి హైకోర్టును ఏర్పాటు చేస్తామనే మాట కూడా చెప్పడం జరిగింది. కానీ, నాల్గవ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది, మూడు సంవత్సరాలు గడిచిపోయినా, ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడిని తీసుకువచ్చిందని, అదేవిధంగా ఎప్పటిలోపు హైకోర్టు వస్తుందని ప్రజానీకం, న్యాయవాదులు పోరాటం చేసిన యోధులు అందరూ వేచి చూస్తున్నారు. ఇప్పుడు న్యాయశాఖ మంత్రిగా రవిశంకర్ ప్రసాద్ గారు ఉన్నారు. ఆయనకి మనం ఎన్నో సార్లు ఈ విషయంపై రెప్రెజెంట్ చేశాము. కనుక ఆ విషయాల్లో ఇప్పుడు పరిస్థితి ఏమిటని ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. తెలంగాణ కాంగ్రెస్ తరపున దామోదర్ రెడ్డి గారు లీగల్‌సెల్ కమిటీని తీసుకువెళ్లి, అనంత్‌శ్రీరామ్‌గారు కేంద్ర మంత్రిగారికి రెప్రజంటేషన్‌ను కూడా ఇవ్వడం జరిగింది. అదే విధంగా తెలంగాణలో హైకోర్టు ఏర్పడితే

ప్రమోషన్స్, ఉద్యోగ నియామకాలకు బాగుంటుందని చాలా సార్లు ప్రొటెస్ట్‌లు కూడా తెలపడం జరిగింది.

పేద రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటున్నందున, వారిని కాపాడేందుకు డెట్ రికవరీ కమీషన్ బిల్లును శాసనసభలో గత సంవత్సరం మార్చి నెలలో చట్టం రూపములో తీసుకురావడం జరిగింది. ఈ బిల్లు గజిట్ కూడా అయిపోయింది. కానీ, ఈ కమీషన్ ఏర్పాటు కాలేదు. ఈ కమీషన్‌కు రిటైర్డ్ హైకోర్టు జడ్జిని నియమించి, ఒక కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేస్తే, పేద ప్రజలు ఎవరైనా సరే వడ్డీ వ్యాపారస్తుల నుంచి కానీ, మైక్రో ఫైనాన్స్ వారి వల్ల కానీ, ఇబ్బందులుంటే వారు ఒక పిటీషన్‌ను పెట్టుకుంటే, సివిల్ కోర్ట్ పవర్స్ ఈ కమీషన్‌కు ఉంటాయి. కనుక చట్టం చేసి సంవత్సరం గడిచిపోయినప్పటికీ కూడా చట్టాన్ని అమలు చేయనందున పేద రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కనుక ఈ కమీషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ఢిల్లీలో ఉన్న తెలంగాణ భవన్ 30 సంవత్సరాల క్రితం కట్టినది, అది చాలా పాతది. అక్కడ భూమి ఉంది, కనుక అధునాతన సౌకర్యాలతో, 100 నుంచి 150 గదులు ఉండే విధంగా ఒక మంచి భవనాన్ని నిర్మించుకోవాలి. అదేవిధంగా మంత్రులు, శాసనసభ్యులు, ఏదైనా పనిమీద ఢిల్లీకి వెళ్లినప్పుడు వాహన సౌకర్యం ఉండాలి. బాంకెట్ హాల్ ఉండాలి, అదే విధంగా కంప్యూటర్ ఆపరేటర్‌తోపాటు ఒక అసిస్టెన్స్ ఉండే విధంగా మనం కృషిచేయాలని తెలియజేస్తున్నాను.

నేను నా నియోజకవర్గంలో 'మన పరిగి, మన ఎమ్.ఎల్.ఏ' అని కాల్‌సెంటర్ కాన్సెప్ట్‌ని తీసుకురావడం జరిగింది. దీని మూలంగా శాసనసభ్యులం సమావేశాల్లో బిజీగా ఉన్నప్పుడు, ఎంతోమంది ప్రజానీకం ఫోన్ చేసినప్పుడు, ఫోన్ లిఫ్ట్ చేయకపోతే వారు బాధపడతారు. జయేష్‌రంజన్‌గారు ఫోన్ చేసి ఈ విధంగా చేయడం చాలా బాగుందన్న మాట నాకు చెప్పడం జరిగింది. నియోజకవర్గంలో ఏ సమస్యలు ఉన్నా వాట్సప్ మెసెజ్‌ద్వారా కానీ, వాయిస్ కాల్‌ద్వారా కానీ, సమాచారం కాల్‌సెంటర్‌కి వస్తే, వారితో మరల మాట్లాడే అవకాశం ఉంటుంది. కనుక మంత్రి హరీష్‌రావు గారిని, కె.టి.ఆర్‌గారిని ఈ విధంగా అందరికీ ఉపయోగపడే విధంగా ఒక చిన్న కాల్‌సెంటర్‌ని ఏర్పాటు చేయమని కోరుతున్నాను.

**12.10**
**మ.**

جناب ممتاز احمد خاں (Janab Mumtaz Ahmed Khan): جناب اسپیکر صاحب! آج کے جو Demands ہیں، یعنی State Legislature, Governor and Council of Ministers, Administration of Justice, General Administration and Elections, Fiscal Administration and Planning, Survey and Statistics, Information and Public Relations. میں اس پر discussion کر رہا ہوں۔ State Legislature پر میں آپ سے کہنا چاہتا ہوں کہ آج ہم ایم ایل ایز ہیں، ہم مسلسل عوام کی خدمت کر رہے ہیں، لیکن جو سابقہ Legislators ہیں، ان کو حکومت کی جانب سے سہولتیں دینا چاہئے۔ Legislators کو ان کے علاج کے لئے ایک سال کے لئے بطور medical reimbursement دو لاکھ روپے دئے جاتے ہیں جونا کافی ہیں۔ چونکہ آج treatment اتنا مہنگا ہو چکا ہے، کوئی اگر کسی دواخانہ میں علاج کے لئے جائے تو پہلے initially وہ لوگ کم ازکم ایک لاکھ روپے جب تک جمع نہ کروائے، اس کا علاج نہیں کیا جاتا۔ تو میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ سابقہ Legislators کو تمام medical facilities دینا چاہئے اور ان کے جو ماہانہ وظائف ہیں، چونکہ آج مہنگائی اتنی بڑھ چکی ہے، اس لئے ان کے وظیفوں میں اضافہ کرنا چاہئے۔ سابق Legislators کافی پریشان ہیں۔ حال ہی میں حکومت نے کچھ اضافہ کیا۔ میں آپ کے ذریعہ کہنا چاہتا ہوں کہ اس کے اندر اور بھی اضافہ کرنے کی ضرورت ہے۔ اور حکومت نے ہم Legislators کو پانچ لاکھ روپے دئے تھے، جس میں سے تین لاکھ روپے ہمارے فنڈس سے اور دو لاکھ روپے متعلقہ منسٹر کے ذریعہ دئے جا رہے ہیں۔ چونکہ سال کے ختم پر بھی متعلقہ منسٹر کی جانب سے جو دو کروڑ روپے تھے، متعلقہ منسٹر کے ذریعہ آج تک بھی وہ release نہیں کئے گئے ہو تو میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہتا ہوں کہ اگر یہ دو کروڑ روپے release کئے جائیں تو ہمارے علاقوں کے اندر بہت سارے کام کروائے جا سکتے ہیں۔ اور میں آپ کے ذریعہ Administration of Justice پر یہ کہنا چاہتا ہوں کہ چونکہ یہ عدلیہ بہت اہم محکمہ ہے، وہاں پر نظم ونسق کے لئے حکومت کی جانب سے اسّی کروڑ روپے بجٹ مختص کیا گیا۔ ہائی کورٹ اور اس کے تحت City Civil Court, Criminal Court, District Courts, Special Courts, Labour Court اور اس کے علاوہ mobile courts ہیں۔ ہائی کورٹ کے ججس کی جائیدادیں خالی ہیں، جن عہدوں کو پُر کرنے کی ذمہ داری سپریم کورٹ اور مرکزی حکومت پر عائد ہوتی ہے۔ دوسری طرف ہائی کورٹ اور اس کے تحت ذیلی کورٹس کے عہدوں کو پُر کرنے کی ذمہ داری ہائی کورٹ اور ریاستی حکومت کی ہوتی ہے۔ ہائی کورٹ کے ججس کے عہدوں کو پُر نہ کرنے کی ایک وجہ ہائی کورٹ کی تقسیم میں تاخیر کا ہونا ہے۔ اس کو جلد سے جلد حل کرنا چاہئے۔ اس تعلق سے تلنگانہ حکومت مرکزی حکومت سے نمائندگی کرے، لیکن ہائی کورٹ کو جلد سے جلد تقسیم کیا جائے اور جتنے بھی خالی جائیدادیں اور عہدے ہیں ان کو فوری پُر کیا جائے۔ City Civil Court, District Court, Criminal Court and Special Court کے اندر کئی ججس اور Magistrates کے عہدے خالی ہیں، ان عہدوں کو پُر نہ کرنے کی وجہ سے ہزاروں کیس pending ہیں اور لوگ برسہا برس سے عدالتوں کی چکریں کاٹ رہے ہیں۔ ان ہزاروں

کے ساتھ مل کر خالی authorities کو جلد سے جلد نپٹانے کے لئے میرا ریاستی حکومت سے مطالبہ ہے کہ وہ ہائی کورٹ کے cases عہدوں کو پُر کرے۔ پی پی اور جی پی کے کئی عہدے خالی پڑے ہوئے ہیں۔ لہذا میرا حکومت سے مطالبہ ہے کہ وہ ان خالی جائیدادوں کو فوری پُر کرے۔ ہائی کورٹ کے ججس کے تقررات کے بعد اگر اراضی کی ضرورت پڑتی ہے تو ہماری حکومت سے مطالبہ ہے کہ سٹی کالج کی بلڈنگ جو ہائی کورٹ سے بالکل متصل ہے، وہ ہائی کورٹ کو دی جائے اور پرانے شہر میں دارالشفاء میں قلی قطب شاہ اربن دیولپمنٹ اتھاریٹی کا جو آفیس ہے، اس کی کافی بڑی جگہ ہے، وہاں پر اگر ایک نئی عمارت بنا کر سٹی کالج کو وہاں پر منتقل کیا جائے تو ہائی کورٹ وہیں پر قائم رہ سکے گا۔ تو میری آپ سے گزارش ہے کہ فی الحال اس کو بیس کروڑ روپئے کا بجٹ دے کر جلد سے جلد دارالشفاء کے اندر جو قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھاریٹی کا آفیس ہے، وہاں پر اس عمارت کو بنوانا چاہئے۔ جناب اسپیکر صاحب! تلنگانہ سرکاری زبان کمیشن کی تشکیل عمل میں لائی گئی، لیکن اس میں اب تک صرف چیرمین کا تقرر کیا گیا ہے جبکہ دیگر ممبران کا تقرر نہیں کیا گیا۔ فوری طور پر ممبران کا تقرر کیا جائے۔ اس کے ذریعہ اردو جاننے والوں کو بھی اس کمیشن کا ممبر بنایا جاتا ہے، فوری طور پر ان اردو داں ممبر کا بھی تقرر کیا جائے۔ تلنگانہ حقوق انسانی کمیشن کی جلد سے جلد تشکیل عمل میں لاتے ہوئے اس کے چیرمین اور اراکین کا فوری تقرر کیا جائے۔ آج کل یہ کمیشن صرف ایک سکریٹری کے ذریعہ چلایا جارہا ہے۔ یہ ایک انتہائی خوشی کی بات ہے کہ حکومت تلنگانہ نے اردو کو دوسری سرکاری زبان کا درجہ دیا، کیوں نہ ہو اردو کو تلنگانہ سے جدا نہیں کیا جاسکتا۔ میں حکومت سے جاننا چاہتا ہوں کہ ریاست کے 31 اضلاع کے دفاتر میں اردو کے استعمال کے لئے کیا کوششیں کی جارہی ہیں؟ بظاہر اردو کو دوسری سرکاری زبان کا درجہ دیا گیا، لیکن اس پر عمل آوری ندارد ہے۔ سرکاری دفاتر کے بورڈس پر اردو تحریر نظر نہیں آتی اور نہ ہی کسی آر ٹی سی بس پر اردو میں لکھا جاتا ہے۔ اس سے قبل بھی ایوان کے اندر جب ٹرانسپورٹ کا مسئلہ آیا تو اکبر الدین اویسی صاحب اور ہمارے دوسرے ممبرس نے بسوں پر اردو میں لکھنے کے لئے کہا۔ اضلاع میں دفتروں میں اردو درخواستوں کا کوئی پرسانِ حال نہیں ہے۔ یہاں پر برائے نام ٹیچرس کو لیا جاتا مگر کام نہیں ہوتا۔ اس کے لئے پیشہ وارانہ مترجم اور Urdu Computer Operators بھی نہیں رہتے۔ ان کا تقرر کیا جائے تا کہ اردو زبان کے ساتھ انصاف ہو سکے۔ ساٹھ سال سے اردو کے مٹھاس کی باتیں کی جارہی ہیں، مگر اس کی مٹھاس دوسروں تک نہیں پہنچائی جارہی ہے۔ چونکہ ہمارے سی ایم کے سی آر صاحب جو اردو سے محبت رکھتے ہیں، ان سے امید ہے کہ وہ اس سلسلہ میں شخصی دلچسپی لیتے ہوئے اضلاع میں اردو عملہ کا تقرر کریں گے۔ حیرت کی بات یہ ہے کہ اردو کی بات ہو رہی ہے، مگر خود ہماری اسمبلی کے اندر اردو ٹرانسلیٹر، اردو کمپیوٹر آپریٹر اور اردو انٹرپریٹر کی جائیدادیں خالی ہیں۔ ہم کئی برسوں سے اسمبلی کے اندر اردو ٹرانسلیٹر اور اردو کمپیوٹر آپریٹر کے تعلق سے بول رہے ہیں، لیکن آج تک ان کو fill up نہیں کیا گیا۔ اس تعلق سے اسپیکر صاحب اور سی ایم صاحب، دونوں نے بارہا تیقن دلایا ہے کہ ان عہدوں کو جلد سے جلد پُر کیا جائے گا، لیکن افسوس کی بات ہے کہ آج تک ان کو پُر نہیں کیا گیا۔ اسپیکر صاحب! اب ایک بار پھر میں آپ کو توجہ دلا رہا ہوں کہ ان vacancies کو فوری fill up کریں اور اس دوران چار فیصد تحفظات کا لحاظ رکھا جائے۔ ایسی بھی شکایت ہے کہ خود اسمبلی کے اندر outsourcing employees میں چار فیصد تحفظات پر عمل نہیں کیا جارہا ہے۔ خوشی کی بات یہ ہے کہ کونسل اور اسمبلی کی ویب سائٹ شروع کی گئی۔ کانگریس اور تلگو دیشم کے دور میں صرف کاغذ پر اردو کے لئے دوسری سرکاری زبان کا درجہ تھا، لیکن اس پر عمل نہیں کیا گیا۔ آج اسمبلی کا مواد، ایجنڈا اور سوالات اردو ویب سائٹ پر مل رہے ہیں۔ میں چیرمین صاحب کو، ڈپٹی چیرمین صاحب کو، اسپیکر صاحب کو، میڈم ڈپٹی اسپیکر کو، ہریش راؤ صاحب کو اور اردو کے تمام عملہ کو مبارکباد دیتا ہوں کیونکہ یہ ہندوستان میں سب سے پہلی اسمبلی ہے جہاں اردو کی ویب سائٹ شروع کی گئی ہے۔ اردو ویب سائٹ کے لئے کسی آفیسر کا تقرر نہیں کیا گیا، Retired Officers سے کام لیا جارہا ہے۔ میں آپ کے ذریعہ General Administration and Elections کے تعلق سے کہنا چاہ رہا ہوں کہ الیکشن کے زمانہ میں الیکشن کمیشن کی طرف سے انتظامات کئے جاتے ہیں۔ جو electoral roll بنایا جاتا ہے، اس میں نام لکھوانے کے باوجود لسٹ میں ہزاروں ووٹرس کے نام نہیں آتے۔ ان کے پاس ووٹر آئی ڈی کارڈ ہوتا ہے، اور تمام چیزیں مہیا ہونے کے بعد بھی جب وہ الیکشن کے وقت ووٹ ڈالنے کے لئے جاتے ہیں تو وہاں پر لسٹ میں نام نہ ہونے کی وجہ سے ہزاروں ووٹرس اپنے ووٹ سے محروم ہو جاتے ہیں۔ اور الیکشن کے وقت جس اسٹاف کا تقرر کیا جاتا ہے، تھوڑی سی ٹریننگ دے کر جن Presiding Officers کو appoint کیا جاتا ہے، ان کو کسی قسم کا knowledge نہیں ہوتا، اور ہر الیکشن کے اندر جیسا کہ 1999 سے جو ای وی ایم مشینوں کے ذریعہ پولنگ ہو رہی ہے تقریباً ہر constituency کے اندر 40% machines دو دو گھنٹے تک کام نہیں کرتے جس کی وجہ سے ہزاروں ووٹرس اپنا ووٹ ڈالنے سے محروم ہو رہے ہیں۔ تو میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہتا ہوں کہ کم از کم الیکشن کا جو process ہے، اس کو صحیح کریں۔ جن Presiding Officers کو آپ لوگ depute کرتے ہیں، ان کو کسی قسم کے معلومات نہیں ہوتے اور ان کو کوئی knowledge نہیں ہوتا۔ جب پولنگ شروع ہوتی ہے تو وہ ایک گھنٹے تک پولنگ شروع نہیں کرتے۔ تو میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہتا ہوں کہ الیکشن کا جو process ہے، وہ بڑا اہم process ہے۔ آج مختلف قسم کی باتیں کہی جارہی ہیں۔ حکومت کو ان پر غور کرنا چاہئے۔ بہر حال میں آپ کے ذریعہ یہ تمام باتیں حکومت سے کہنا چاہتا ہوں۔ تلنگانہ میں سرکاری زبان کمیشن کی تشکیل تو عمل میں لائی گئی، لیکن اس میں اب تک صرف چیرمین کا تقرر ہوا ہے، جبکہ دیگر ممبرس کے appointments نہیں ہوئے ہیں۔ اردو جاننے والوں کو بھی اس کمیشن کا ممبر بنانا چاہئے۔ میں آپ کے ذریعہ یہ چند مطالبات حکومت کے سامنے رکھ رہا ہوں۔ میری آپ کے ذریعہ حکومت سے گزارش ہے کہ وہ ان پر عمل آوری کر کے ان تمام چیزوں کو صحیح طریقہ سے کرے۔ Thank you.

12.20 మ. **శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:–** అధ్యక్షా, మీకు తెలుసు, ఈ పద్దులు 1996 తరువాత సభలో చర్చకు వచ్చిన దాఖలాలు లేవు. మొట్టమొదటిసారిగా చాలా సంవత్సరాల తరువాత ఈ పద్దులు సభలో చర్చకు వచ్చాయి. ఎప్పుడూ గిలిటిన్ అవుతూ ఉంటాయి. సుమారు పదిహేడు సంవత్సరాలు ఈ డిమాండ్స్ చర్చకు రాలేదు. శాసనసభలో మీ అధ్యక్షతన అన్ని పద్దులు చర్చకు రావడం, అన్ని పక్షాల వారు పారదర్శకంగా వాటిని చర్చించడం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోనే జరుగుతుంది. దానికి సభాపరంగా ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను.

అదే విధంగా డిమాండ్‌కు సంబంధించి ప్రధాన పరిపాలన శాఖలో పద్నాలుగు హెచ్‌ఓడిలున్నాయి. ఈ సిబ్బంది అధికారాలు జీతభత్యాలు, ఇతర కార్యాలయాల చెల్లింపులు, కేటాయించడం అందులో జరుగుతుంది. వారి ఉద్యోగులను ప్రోత్సహించడానికి వారికి వృత్తిపరమైన సర్వీసులు ప్రోత్సహించడం జరుగుతుంది. అదే విధంగా అధికారభాషా సంఘం ద్వారా రాష్ట్రంలో తెలుగును మొదటి అధికార భాషగా, ఉర్దూను రెండవ అధికార భాషగా అమలు చేయడానికి ఛైర్మన్, నలుగురి సభ్యులతో సంఘం ఏర్పడింది. రాష్ట్ర ఉత్సవాలు నిర్వహించడం, వివిఐపిల సందర్శనలో ఇతర కార్యక్రమాలకు ఈ యొక్క ప్రధాన పరిపాలన శాఖ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటుంది.

అవినీతి నిరోధక శాఖలో రాష్ట్రంలో అవినీతికి పాల్పడిన వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ శాఖ (ఇ) – కార్యాలయం, లీగల్ మ్యాప్‌లను ప్రారంభించడం జరిగింది. జివిడి నిఘా విభాగం ద్వారా ప్రభుత్వ ఆదాయాలు, ఆస్తులు నష్టపోకుండా నిరోధించడం జరుగుతోంది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ గురించి ప్రస్తావించారు. దీనికి సంబంధించి రెండు రాష్ట్రాల శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయి. పంపకం జరిగిన తరువాత దాని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. దీని ఆధ్వర్యంలో ఎమ్‌సిహెచ్‌ఆర్‌డిలో ప్రభుత్వ రంగ సంస్థలకు ట్రెయినింగ్ ఇవ్వడం, ఉద్యోగులకు విధి విధానాలతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సిఇఒతో ఎన్నికలు జరపడం, కొత్తగా ఓటర్స్ జాబితా తయారు చేయడం, ఓటర్స్ ఐడి కార్డ్‌లలాంటివి, ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమం, ఎన్నికల సిఇఒగారి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

అదే విధంగా సమాచార పౌర సంబంధ శాఖకు సంబంధించి ఔట్‌డోర్ మీడియా, ఇండోర్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, ఫిల్మ్ ఇండస్ట్రీకి ప్రోత్సాహకాలు, జర్నలిస్ట్‌లకు వెల్ఫేర్ ఫండ్స్‌లాంటివి ఈ డిపార్ట్‌మెంట్ ఆధీనంలో జరుగుతున్నాయి. ఇప్పటికే చిత్ర రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా టి.వి. పరిశ్రమ, నాటక రంగాలు అభివృద్ధి చెందుతాయని, చిత్ర రంగానికి చెందిన మొత్తం విభాగాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో హైదరాబాద్‌లో ఒక ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువు చేయడం, టివి, ఆడియో, ప్రింట్‌ద్వారా తెలపడం ఈ శాఖ యొక్క ప్రధాన బాధ్యతలుగా నిర్వహిస్తుంది. ఇప్పటికే ఔట్ డోర్ మీడియాలో రూ.70కోట్లు , ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి ఏజన్సీలు నిర్మించే డాక్యుమెంటరీ సీరియల్స్‌ని స్పాన్సర్ చేయడం , శాటిలైట్ రేడియో ద్వారా , సిసి టి.వి.ల ద్వారా ప్రత్యక్ష ప్రసారాల ద్వారా ముఖ్యమంత్రి, తదితర మంత్రుల సందర్శనలు ప్రచారం చేయడమే కాకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడం జరుగుతుంది.

ప్రింట్ మీడియాలో సామాజిక ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు వార్తాపత్రికల ద్వారా ప్రత్యేక సంచికలో ప్రకటనల ద్వారా ప్రచారం చేయడం జరుగుతుంది. జర్నలిస్ట్‌ల సంక్షేమ నిధికి ఇప్పటికే అల్లం నారాయణగారు, ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిధిని సమకూర్చి, వారికి సంబంధించిన సంక్షేమం, ప్రమాదాలకు గురైన జర్నలిస్ట్‌లకు చెందిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించడం, డిపెండెంట్స్ ఉంటే మూడు వేల రూపాయల చొప్పున ఐదు సంవత్సరాలు పెన్షన్ చెల్లించడం, పిల్లలకు రూ. 1000 చొప్పున పదవ తరగతి వరకు ట్యూషన్ ఫీజు చెల్లించడం జరుగుతుంది. జర్నలిస్ట్‌ల ఆరోగ్య భద్రతా కార్డులు, మీడియా అక్రిడిషన్‌లు, ఉచిత బస్ పాస్‌లు, రాయితీపైరైల్వే పాస్‌లు మొదలైనవి కల్పించడం జరుగుతుంది. అదే విధంగా రామ్‌మోహన్ రెడ్డిగారు, మొజాం ఖాన్ గారు ఎమ్‌ఎల్‌ఏల యొక్క మెడికల్ ఎక్స్‌పెండిచర్ పెంచమని అడిగారు.

హైకోర్టుకు సంబంధించి చర్చలు జరుగుతున్నాయి. ఉర్దూ భాష తెలిసిన వారిని కోర్టులలో పెట్టమని సభ్యులు అడిగారు. 31 జిల్లాల్లో ఉర్దూ బాషా పండితులు ఉండాలని సభ్యులు డిమాండ్ చేశారు. వీటన్నిటినీ తప్పకుండా పరిశీలించి శాఖాపరంగా జరిగే కార్యక్రమాలు నిర్వహిస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తూ, కట్‌మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకొని, డిమాండ్స్‌ను పాస్ చేయమని మీ ద్వారాకోరుతున్నాను

12.30 మ. *** శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:–** అధ్యక్షా, న్యాయశాఖా పరమైన విషయాలలో సచివాలయములోని అన్ని శాఖలకు న్యాయశాఖ సలహాలనిచ్చే శాఖగా ఉంటుంది. వీటితో పాటు న్యాయశాఖ ముసాయిదా ఉత్తర్వులను అధిసూచనలను, నియమములను, ఉపవిధులను, వినియమములను, అవగాహన పత్రాల (శాసనాత్మక మరియు శాసన సమ్మతము కాని వాటిని) నియమములను, అనుదేశములను మరియు ముసాయిదాలను మొదలగు వాటిని పరిశీలిస్తుంది. శాసనాల విషయంలో, శాసనసభకు సంబంధించి తయారు చేయబడే ముసాయిదా బిల్లులను, మరియు అధ్యాదేశములను మరియు ముసాయిదాలను మొదలగు వాటిని పరిశీలిస్తుంది. శాసనాల విషయములో శాసన సభకు సంబంధించి

*An asterisk before the name indicates confirmation by the Member

తయారు చేయబడే ముసాయిదా బిల్లులను మరియు అధ్యాదేశములను కూడా ఈ శాఖ పరిశీలిస్తుంది. తెలంగాణ న్యాయవాదుల సంక్షేమ నిధి మరియు తెలంగాణ న్యాయవాదుల గుమస్తాల నియామకములను మరియు స్టాండింగ్ కౌన్సిలు నియామకములను కూడా న్యాయ శాఖ నిర్వహిస్తుంది. నల్సార్ (జాతీయ న్యాయ అధ్యయన మరియు పరిశోధన అకాడమి) విశ్వవిద్యాలయము మరియు ఐసీఏడీఆర్ (ప్రత్యామ్నాయ వివాదముల తీర్మానము కొరకైన అంతర్జాతీయ కేంద్రము) హైదరాబాదు పరిపాలన నిర్వహణకు సంబంధించిన వ్యవహారములను కూడా న్యాయశాఖ నిర్వహిస్తుంది. శాసనసభలో ప్రవేశపెట్టు శాసన సభ యొక్క వివిధ బిల్లులను తెలుగు భాషలోనికి అనువాదము చేసి శాసనసభలో ప్రవేశపెట్టుట, ముసాయిదా అధ్యాదేశములను గవర్నరుచే ఆమోదింపజేయుట, రాష్ట్ర చట్టాలను మరియు కేంద్ర చట్టాలను తెలుగులోనికి అనువాదము చేయుటకు సంబంధించిన పనులను కూడా న్యాయశాఖ నిర్వహిస్తుంది. అడ్వకేటు జనరల్, ప్రభుత్వ న్యాయవాదుల, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల అడ్మినిస్ట్రేటర్ జనరల్ మరియు అఫీషియల్ ట్రస్టీల కార్యాలయముల యొక్క పరిపాలన, న్యాయపాలన, ఈశాఖ నియంత్రణలోనున్నవి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవహారాల నియమావళిలోని 41 నుండి 56 వ నియమముల క్రింద న్యాయశాఖ యొక్క కృత్యములు నిర్వర్తించబడుతున్నాయి.

సర్వీసు విషయాలకు సంబంధించిన మరియు భారత సంవిధానములోని నిబంధనల అర్థాన్వయ వివరణకు సంబంధించిన సివిల్ మరియు క్రిమినల్ విషయాలకు సంబంధించిన సచివాలయములోని అన్ని శాఖల నుండి ఈ శాఖకు పంపబడే న్యాయ అంశాలపై సలహాలను, అభిప్రాయములను తెలియజేయును. ఈయన న్యాయశాఖాధిపతిగా మరియు పరిపాలన అధికారిగా ఉండి న్యాయశాఖ వ్యవహారాలను నిర్వహిస్తూ తెలంగాణ అడ్వకేట్ల సంక్షేమ నిధి మరియు తెలంగాణ అడ్వకేట్ల గుమస్తాల సంక్షేమ నిధికి సంబంధించిన వ్యవహారాలను కూడా నిర్వహిస్తారు. హైదరాబాదులో గల ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు ఇంకా విభజించబడ లేదు. ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు మొత్తం పదవుల సంఖ్య ఈ విధంగా ఉన్నాయి. హైకోర్టులోని మొత్తం జడ్జీల సంఖ్య ) 61, భర్తీ చేయబడిన జడ్జీల సంఖ్య 27, ఖాళీగా ఉన్న జడ్జీల పదవుల సంఖ్య 34. తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో 2016 సంవత్సరంలో ఫైల్ అయిన కేసులు, పరిష్కరింపబడిన కేసులు మరియు పెండింగులో ఉన్న కేసుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి అధ్యక్షా. 31.12.2015 నాటికి ఉన్న కేసుల సంఖ్య 2,70,272, 1.1.2016 నుండి 31.12.2016 వరకు ఫైల్ చేయబడిన కేసుల సంఖ్య 91,127, 01.01.2016 నుండి 31.12.2016 వరకు పరిష్కరింపబడిన కేసుల సంఖ్య 69,638, 31.12.2016 తేదీ నాటికి పెండింగులో ఉన్న కేసుల సంఖ్య 2,91,761. న్యాయాధికారుల ఎంపిక మరియు నియామకము హైకోరు / ప్రభుత్వముచే చేయబడతాయి. గత సంవత్సరం 2016 లో 40 మంది జూనియర్ సివిల్ జడ్జీల నియామకం జరిగింది. హైకోర్టును మినహాయించి తెలంగాణ రాష్ట్రంలో దిగువ కోర్టులలో కేసుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి అధ్యక్షా. 31.12.2015 నుండి పెండింగ్‌లో ఉన్న కేసులు 5,00,298, 1.1.2016 నుండి 31.12.2016 వరకు ఫైల్ చేయబడిన కేసులు, 3,13,613, 01.01.2016 నుండి 31.12.2016 వరకు పరిష్కరించబడిన కేసులు 2,75,780, 31.12.2016 వ తేదీ నాటికి పెండింగ్‌లోనున్న కేసులు 5,38,131.

తెలంగాణ రాష్ట్రంలో లోక్ అదాలత్‌ల ద్వారా 2016 సంవత్సరంలో చాలా కేసులు పరిష్కరించబడ్డాయి. ఆ వివరాలు ఈ విధంగా ఉన్నాయి అధ్యక్షా. నిర్వహించిన లోక్ అదాలత్‌ల సంఖ్య 3276, పరిష్కరించబడిన వివాహములకు సంబంధించిన కేసుల సంఖ్య 614, పరిష్కరించబడిన మొత్తం కేసుల సంఖ్య 1,18,786, నిర్వహించిన న్యాయ అవగాహన శిబిరాలు 1,666.

అడ్వకేట్ల సంక్షేమానికి సంబంధించి 100 కోట్ల రూపాయలను తెలంగాణ ప్రభుత్వం కేటాయించింది, ఆ మొత్తాన్ని, "తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ల సంక్షేమ నిధి" క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, సెక్రటేరియేట్ బ్రాంచిలో ఉంచడం జరిగింది. రాష్ట్ర విభజన తరువాత హైకోర్టు మరియు బార్ కౌన్సిల్ ఇంతవరకూ విభజించబడలేదు. సదరు నిధి నిర్వహణ కోసమైన విధి విధానములను నిర్ణయించడానికి ప్రతిపాదనలు సమర్పించే నిమిత్తం ప్రభుత్వం న్యాయవాదులతో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది.

అధ్యక్షా, ప్రధానంగా రెవెన్యూ పరిపాలనకు సంబంధించి జిల్లాలను ఏర్పాటు చేయడం జరిగినప్పటికీ, ప్రతి జిల్లాలో అవసరమైన కోర్టులను, ఏర్పాటు చేయడానికి హైకోర్టుతో సంప్రదింపులు జరుగుతున్నవి. తెలంగాణ సివిల్ కోర్టుల చట్టము, 1972 క్రింద, నిబంధనల ప్రకారం కొత్త జిల్లాలు ఏర్పడక ముందు సంబంధించిన ప్రాంతములపై అధికారిత పరిధిని వినియోగించుకుంటున్న జిల్లా కోర్టులు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టులు మరియు జూనియర్ సివిల్

జడ్జి కోర్టులు, కొత్త జిల్లాలు ఏర్పాటు కానట్లుగానే, ఆ ప్రాంతముల మీద అధికారితా పరిధిని వినియోగించుకోవడం కొనసాగుతుంది.

కోర్టులు, న్యాయ పరిపాలన, ప్రాసిక్యూషన్ శాఖ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ జుడీషియల్ అకాడమి, ICADR (ప్రత్యామ్నాయ వివాద తీర్మానం కొరకు ఏర్పాటైన అంతర్జాతీయ ప్రాంతీయ కేంద్రం ) నల్సార్ విశ్వవిద్యాలయం వంటివి, న్యాయశాఖలోని ముఖ్యమైన విభాగాలు అధ్యక్షా.

తెలంగాణ రాష్ట్రన్యాయ సేవల ప్రాధికార సంస్థ ద్వారా న్యాయ సహాయ విధానాలు, ఉచిత న్యాయ సహాయం, లోక్ అదాలత్‌లను నిర్వహించడం, చట్టపరమైన అవగాహనను కల్పించడం, NREGS అమలుకు మద్దతునివ్వడం, న్యాయ అక్షరాస్యత పథకాన్ని అమలు చేయడం, విపత్తు బాధితులకు న్యాయ సేవలు అందించడం, పాఠశాల, కళాశాలలో విద్యార్థుల న్యాయ అక్షరాస్యత క్లబ్, గ్రామ పంచాయితీల్లో న్యాయ క్లినిక్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుంది. అదే విధంగా పారా లీగల్‌వాలెంటరీ పథకాలు, మీడియేషన్/ ADR కేంద్రాలు, న్యాయ సహాయ కౌన్సిల్, సంచార లోక్ అదాలత్ న్యాయ శాఖ ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుంది. హైకోర్టు విభజన పూర్తిగా హైకోర్టు పరిధిలోని అంశం. దీని గురించి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున లేఖలు రాయడం జరిగింది. కేంద్రం దీనిని పరిశీలిస్తోంది. హైకోర్టు భవనమునకు సంబంధించిన స్థలము కూడా చూపించడం జరిగింది. కేంద్రప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాము. ప్రస్తుతం 34 న్యాయాధీశుల పదవులు ఉన్నత న్యాయస్థానములో ఖాళీగా ఉన్నాయి. వీటిని త్వరగా నింపాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున లేఖ రాశాం. ఇటీవల ఖాళీలుగా ఉన్న 5 న్యాయాధీశుల పదవులను ఉన్నత న్యాయస్థానములో భర్తీ చేయడం జరిగింది. మిగతా ఖాళీలు నింపడానికి కేంద్రప్రభుత్వంతో కరెస్పాండెన్స్ చేస్తున్నామని మనవిచేస్తూ సభ్యులు కట్‌మోషన్స్‌ని విత్‌డ్రా చేసుకొని, ఈ పద్దులను ఆమోదించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

## 2017-2018 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

(ఆమోదించబడినవి)

***MR. SPEAKER:*** I shall now put the Demands for Grants for voting.

The question is:

"That the Government be granted a sum not exceeding Rs.30,02,45,000/- under Demand No. II (2) – Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs.217,72,60,000/- under Demand No. IV (4) – General Administration and Elections"

"That the Government be granted a sum not exceeding Rs.342,75,18,000/- under Demand No. XIX (19) – Information and Public Relations."

"That the Government be granted a sum not exceeding Rs.96,45,30,000/- under Demand No. I (1) – State Legislature."

"That the Government be granted a sum not exceeding Rs.623,46,50,000/- under Demand No. III (3) – Administration of Justice."

"That the Government be granted a sum not exceeding Rs.15143,34,24,000/- under Demand No. IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statistics."

(PAUSE)

The Motions were carried and the Demands were granted. (అనుబంధం-3)

MR. SPEAKER: The questions is:

To reduce the allotment of Rs. 623,46,50,000/- for Administration of Justice 100/-

న్యాయ శాఖ – కోర్టులలో అన్ని స్థాయిల్లో వున్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 623,46,50,000/- for Administration of Justice 100/-

న్యాయ వాదులు, కోర్టు సిబ్బంది వెల్ఫేర్ ఫండ్ కింద కేటాయిస్తున్న నిధులను వారి సంక్షేమానికి ఖర్చు చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 623,46,50,000/- for Administration of Justice 100/-

తెలంగాణా రాష్ట్రంలో జిల్లాల విభజన అనంతపురం జిల్లాకు ఒక్క కోర్టును ఏర్పాటు చేసి, ప్రజలకు కోర్టులు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ.

To reduce the allotment of Rs. 623,46,50,000/- for Administration of Justice 100/-

తెలంగాణ రాష్ట్రంలో లా కోర్సును పూర్తి చేసి, శిక్షణ పొందుతున్న జూనియర్ లాయర్స్‌కు నెలకు 5000-/- లు స్కాలర్ షిప్ యివ్వాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 623,46,50,000/- for Administration of Justice 100/-

తెలంగాణ రాష్ట్రంలో కోర్టులలో తగిన సిబ్బంది లేక కేసులు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో పడివున్న – వాటి సత్వర పరిష్కారం కొరకు అవసరమైన సిబ్బంది నియామకం చేయనందుకు నిరసనగా.

## DEMAND No. IV

## GENERAL ADMINISTRATION AND ELECTIONS

To reduce the allotment of Rs. 217,72,60,000/- for General Administration of Elections 100/-

రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికి, రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలలో P.M. Sri Narendra Modi గారి ఫోటో పెట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 217,72,60,000/- for General Administration of Elections 100/-

రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తామని, ఉద్యోగ భద్రత, కనీస వేతనం, యితర సౌకర్యాలు కల్పిస్తామని హామీ యిచ్చి 3 సంవత్సరాలు గడుస్తున్నా అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 217,72,60,000/- for General Administration of Elections 100/-

ఎన్నికల్లో అవినీతి విపరీతంగా కొనసాగుతున్నా – ఎన్నికలు జరుగుతున్న పద్ధతుల్లో మార్పు తెచ్చి, అవినీతికి తావులేకుండా కొంత మేరకైనా ఉపయోగపడే దామాషా పద్ధతిన ఎన్నికలు జరపాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 217,72,60,000/- for General Administration of Elections 100/-

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరుప తలపెట్టిన రంగారెడ్డి, హైదరాబాదు, మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎం. ఎల్‌.సి అభ్యర్థి ఫోటోను బ్యాలేట్‌లో తారు మారు చేసి ఎన్నిక వాయిదా వేసిన తీరుకు నిరసనగా.

## DEMAND No. IX

## FISCAL ADMINISTRATION, PLANNING, SURVEYS AND STATISTICS

To reduce the allotment of Rs.15143,34,24,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics 100/-

హైదరాబాదు నగరంలో అంబర్‌పేట అసెంబ్లీ పరిధిలోని వందలాది పేద ప్రజల, వృద్ధుల రేషన్ కార్డులు రద్దు చేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.15143,34,24,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics 100/-

తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో ఉత్పత్తిలో వెనుకబడి వున్నా, రాష్ట్ర జి.డి.పి. 13.7 శాతానికి పెరిగిందని చూపడం, ఏటా రాష్ట్రం అప్పు పెరిగి 1,40,000/– కోట్లకు చేరుతున్నా రాష్ట్రాన్ని బంగరు తెలంగాణగా అభివర్ణిస్తూ, ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs.15143,34,24,000/- for Fiscal Administration, Planning, Surveys and Statistics 100/-

తెలంగాణ రాష్ట్రంలో టి. ఆర్. ఎస్. అధికారంలోకి వచ్చిన 33 నెలల కాలంలో దళిత గిరిజనులకు సబ్ ప్లాన్ క్రింద కేటాయించిన నిధులను యితర రంగాలకు డైవర్ట్ చేసి ఖర్చు పెట్టినందుకు – డైవర్ట్ చేసిన నిధులను క్యారీఫార్వర్డ్ చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

## DEMAND No. XIX

## INFORMATION AND PUBLIC RELATIONS

To reduce the allotment of Rs.342,75,18,000/- for Information and Public Relations 100/-

ప్రభుత్వ అడ్వర్టయిజ్‌మెంట్‌ల నెపంతో పరిమితికి మించి ప్రజాధనాన్ని దుర్వినియోగ పరుస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.342,75,18,000/- for Information and Public Relations 100/-

ప్రభుత్వ అడ్వర్టయిజ్‌మెంట్‌ల జారీలో చిన్న పత్రికలపై వివక్షతను చూపుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.342,75,18,000/- for Information and Public Relations 100/-

ప్రభుత్వ వెబ్‌సైట్‌లలో వివిధ పథకాల గురించి సమగ్ర సమాచారాన్ని ఉంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.342,75,18,000/- for Information and Public Relations 100/-

వివిధ పత్రికల classificationను సమగ్రంగా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.342,75,18,000/- for Information and Public Relations 100/-

జర్నలిస్ట్‌లకు గుర్తింపు కార్డు జారిలో నిబంధనలకు తిలోదకాలను ఇస్తున్నందుకు నిరసనగా.

(PAUSE)

The Motion was negatined and Cut-Motion were lost.

## 2016-17 సం.నికి వ్యయపు అనుబంధ అంచనాల సమర్పణ

(ఆమోదించబడినది)

**SRI TUMMALA NAGESWARA RAO (DEPUTIZING THE MINISTER FOR FINANCE & PLANNING):-** Speaker Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.41129,48,47,000/- for further expenditure in the year 2016-17 as per the Heads of Demands shown in the Notice dated 24th March, 2017."

**MR. SPEAKER-** Supplementary Estimates moved. I shall now put the Supplementary Estimates of Expenditure for voting.

The question is:

"That the Government be granted a sum not exceeding Rs.41129,48,47,000/- for further expenditure in the year 2016-2017 as per the Heads of Demands shown in the Notice dated 24th March, 2017"

(PAUSE)

The Motion was 12 carried and the Supplementary Estimates were granted.

The House is adjourned to meet again at 10.00 AM on Monday, the 27th March, 2017.

(The House then adjourned at 12.39 PM to meet again at 10.00 AM on Monday, the 27th March, 2017.)

*****

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the
Telangana Legislative Assembly and printed at the Assembly Press,
Public Gardens, Hyderabad."